

2వ పేజీలో...

# జనాభా గణన పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం జనాభా గణన పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు.





వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 16, మార్చి 2026 16 పేజీలు


# శవాలపై.. దందా..!




**మల్లంపల్లి అడ్డాగా ఫేక్ ఇన్సూరెన్స్ ముఠా..**

**లక్షల్లో బీమా సొమ్ము లూటీ..**

**కేసులైనా తీరు మారని కేటుగాళ్లు..**

మల్లంపల్లి, ప్రభాతవార్త

ఇన్సూరెన్స్ బీమా అనేది కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన వ్యవస్థ. కానీ అదే పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ చేస్తూ ఫేక్ ఇన్సూరెన్స్ ముఠా కోట్లకు పడగలెత్తుతున్నట్లు మండలంలో తీవ్ర చర్చ జరుగుతోంది. మల్లంపల్లి కేంద్రంగా ములుగు జిల్లాలోని పలు మండలాల్లో ఈ ముఠా చాపకింద నీరులా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు సమాచారం.

**కాటికి కాలు చాపిన వారే టార్గెట్..**

ఈ ముఠా ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న, ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలను లక్ష్యంగా ఎంచుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి."బీమా చేస్తే లక్షల్లో డబ్బు వస్తుంది" అంటూ మాయమాటలు చెప్పి బాధితుల పేర్లపై లక్షల్లో ఇన్సూరెన్స్ పాలసీలు చేయిస్తారని.... స్థానికులు చెబుతున్నారు.అనారోగ్యంతో మరణించిన తర్వాత బీమా సొమ్ము నామినీ ఖాతాలో పడగానే మొత్తం మొత్తాన్ని ముఠా సభ్యులు కాజేసి, కుటుంబాలకు కొంత మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2 లో..



2 లో..

**పెద్దలతో పెద్దయ్య కుంటకు కుట్ర**

**అడ్డదారిలో కోట్ల సంపాదనకు ప్లాన్**

**పంటలకు కరువు అవుతున్న సాగు నీరు**

**తల్లడిల్లుతున్న బాధిత రైతు కుటుంబాలు**

# కుంటను.... మింగేశారయ్యా.. బాబు

**ఊరు కుంటపై కబ్జాదారుల కన్ను**

వరంగల్ సిటి, ప్రభాతవార్త

సమస్త జీవ ప్రాణికోటి కి జీవనాధారం నీరు. జీవనాదారనికి అవసరమైన నీరు ను నిల్వ చేసే కుంట పై కబ్జాదారులు కన్ను వేశారు.కోట్ల విలువ చేసే పెద్దయ్య కుంట భూమి ని కొల్లగొట్టెందుకు పక్కా ప్లాన్ చేశారు.గ్రామంలోని దాదాపు తొంభై మంది కుటుంబాలకు చెందిన పెద్దయ్య కుంట ను కబ్జా చేసి అన్యాయానికి పూనుకున్నారు.పంట పోలాలకు నీరు కరువు చేయడం తో అర్థిక పరమైన సమస్యలు తో సతమవుతున్నారు.దానికి తోడు చేతి నిండా వ్యవసాయం పని చేసుకునే కుటుంబాల కు పూర్తి గా



# కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

**మంత్రి శ్రీధర్ బాబు పిలుపు**

**కాటారంలో ఘనంగా ప్రభుత్వ ఇఫ్తార్ విందు..**

కాటారం, మార్చి 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎల్ జీ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత



2వ పేజీలో...

వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## శవాలపై దందా..!

### మొదటి పేజీ తరువాయి..

**కేసులైనా తీరుమారని ముఠా తీరు**

ఇలాంటి అక్రమాలపై గతంలో వరంగల్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు 2023లో కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే కేసులు నమోదైనా బెయిల్‌పై బయటకు వచ్చిన కీలక నిందితులు తిరిగి అదే దందాను కొనసాగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు వరంగల్‌కు సమీపంలోని మల్లంపల్లి మండలాన్ని అడ్డాగా చేసుకుని ములుగు జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో అమాయక కుటుంబాలను మోసం చేస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

**జిల్లాలు దాటి కార్యకలాపాలు**

ముఠా సభ్యులు ములుగు జిల్లాతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల వరకు తమ వల విస్తరించారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమాయక ఆదివాసి కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని బీమా సొమ్మును లక్షల్లో కాజేస్తూ కోట్లకు ఎదిగారని మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**పోలీసుల దృష్టికి రాకుండా జాగ్రత్తలు**

మొదట ఇద్దరు, ముగ్గురితో ప్రారంభమైన ఈ ముఠా ఇప్పుడు పాతిక మందికిపైగా సభ్యులతో చీకటి రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా బాధితులు పోలీసులను ఆశ్రయించే పరిస్థితి వచ్చినప్పుడు కొంతమంది పెద్దమనుషులను రంగంలోకి దించి బాధిత కుటుంబాలను ఒప్పించి ఫిర్యాదులు రాకుండా చూసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఇన్సూరెన్స్ పేరుతో అమాయక కుటుంబాలను మోసం చేస్తున్న ఈ ముఠాపై అధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

---

## కుంటను మింగేశారయ్యా.. బాబు

### మొదటి పేజీ తరువాయి..

జీవనాధారం కోల్పేయేలా చేశారు. కాగా కుంట భూమి లో కాకుండా వేరే ఇతర పంట పోలాల్లో వ్యవసాయం చేసుకొని జీవించే కుటుంబాలకు సాగు నీరు లేక పంటలు ఎండుతున్నాయి. దాని వలన రైతుల పంటలకు నీరు అందక పంటలే కాకుండా, తిండి పెట్టే రైతన్నల కడుపు ఎండ కొడుతున్నారు. 28 ఎకరాల పై చిలుకు కుంట భూముల ను ఊరు పెద్దల తో కలిసి కబ్జాదారులు మింగేశారు. ఊరు లో వ్యవసాయం చేసుకునే కుటుంబాలకు అన్యాయం చేశారు. వ్యవసాయామే దిక్కు అనుకొని జీవిస్తున్న రైతన్న కుటుంబాలు భూమి కోసం ఎదురుచూస్తున్నారు. కాని అధికారులు సైతం కబ్జాదారులకు కొమ్ము కాయడం తో పెద్దయ్య కుంట భూములు కోల్పోయే పరిస్థితులు ఉన్నాయని తల్లడిల్లుతున్నారు.

**వ్యవసాయం కోసం పెద్దయ్య కుంట**

ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన 28ఎకరాల పై చిలుకు పెద్దయ్య కుంట పంటలకు పెద్ద దిక్కు. ఆలాంటి పెద్ద దిక్కును ఊర్లో ఉండే కొంత మంది పెద్దలు నొక్కుతున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు. దానిని కేవలం వ్యవసాయ పంటల కోసం ఊరందరూ కలసి ఏర్పాటు చేసుకున్న కుంట. కాని నేడు కబ్జాదారుల కబంధ హస్తాల చేతిలో కుంట బంది కావడం తో వ్యవసాయ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని వాపోతున్నారు. రైతు కుటుంబాలకు ఏ ఆధారం లేకుండా చేసేందుకు ఊరు పెద్దల తో కుట్రలు పన్ని కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఊరు మంచి చెడులను మరిచి ఈ అన్యాయానికి ఒడి కట్టారని అంటున్నారు. కబ్జాదారుల తో చేతులు కలిపి వచ్చిన లాభాల్లో కొంత పక్కానేసుకొని మిగిలిన రైతు కుటుంబాలను నిండా ముంచే ప్రయత్నం చేస్తున్నారని మండిపడుతున్నారు. పెద్దలు అని నమ్ముతే, పెద్దయ్య కుంట భూమి హక్కులు చేజిక్కించుకొని ఇంతటి దారుణానికి ఒడిగట్టారని రైతు కుటుంబాలు ఆరోపిస్తున్నారు. కాని ఆ భూమి పై హక్కులు నక్కలపల్లి గ్రామానికి చెందిన దాదాపు 90 కుటుంబాలకు వర్తిస్తుందని అన్నారు. అది తాతల కాలం నాటి నుండి వ్యవసాయ సాగు నీరు కోసం ఉపాయోగిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ఆనావాళ్ళు లేకుండా చేసి ప్లాట్స్ చేసి అమ్మే ప్రయత్నం చేస్తున్నారని కొందరు రైతులు అంటున్నారు. కుంట లో నీరు నిల్వ లేకుండా చేయడం తో పంటలకు సాగు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందుతున్నారు. కొద్ది పాటి భూమి ఉన్న పంట వేసుకొని జీవించే భరోసా కనుమరుగు అవుతుందని తెలిపారు. కాని అధికారులు మాత్రం కబ్జాదారుల కు కొమ్ము కాస్తు వ్యవసాయ రైతులకు కాసింత ఆసరా కోల్పోయే పరిస్థితులు తీసుకస్తున్నారని మండిపడుతున్నారు. వ్యవసాయమే దిక్కుగా జీవించే కుటుంబాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

---

## కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలి

### మొదటి పేజీ తరువాయి..



రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదరభావాన్ని మరియు ఐక్యతను పెంచుతాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తుందని, ముస్లింల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇఫ్తార్ విందు అనంతరం స్థానిక ముస్లిం ప్రతినిధులతో కలిసి మంత్రి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి అందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, విందులో వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, ఇజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ పంతకానితిర్మల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్, కొయ్యూరు సర్పంచ్ లు హసీనాబాను, రాజమ్మ, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మత గురువు మిర్జా సిద్దిక్ బేగ్, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, చోటే మియా, దాదా మియా, ఎస్కే అమీర్, నసీర్, అబ్బాస్, ఎండి గౌస్ ,బషీర్ ,జానీ ,సర్దార్ ,బాజీ, బాబర్, జమీర్, రాఫ్ ఖాన్ ,సలీం, కలీం మైనారిటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

---

## జనాభా గణన పకడ్బందీగా నిర్వహించాలి

### మొదటి పేజీ తరువాయి..



ఆదివారం జరిగిన జనాభా లెక్కల శిక్షణ తరగతుల సమావేశానికి హాజరై మాట్లాడుతూ మొదటి దశలో ఇండ్ల జాబితా మే 11 నుండి జూన్ 9వరకు రెండవ దశ జనాభా గణన ఫిబ్రవరి 2027వ సంవత్సరంలో జరుగుతుందన్నారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణాంకాలు కీలకంగా ఉన్నాయన్నారు. ఈ గణన దేశంలో మొదటి సారిగా డిజిటల్ విధానం ద్వారా మొబైల్‌యాప్, వెబ్ పోర్టల్‌ను ఉపయోగించి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వల్లూరి శ్రీనివాసరావు, అశోక్, రామ్‌దన్, జనాభా లెక్కల అధికారులు యువేందర్‌బాబు, రవినాయక్, ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, డిఆర్డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

---

# లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

### ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి కావాలి..

### ఫ్యాక్టరీ సమీపంలో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు చర్యలు

### మంత్రి తుమ్మల

**కొణిజర్ల మార్చి 15 ప్రభాతవార్త :**

ఏప్రిల్ నెలాఖరు నాటికి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం కొణిజెర్ల మండలంలో పర్యటించి అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆయిల్ పామ్ మొక్కలు తీసుకొచ్చి మొదటిసారిగా నాటడం జరిగిందని అన్నారు. అప్పటివరకు మనకు ఈ పంట లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కూడా ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం అనుమతులు తాను సాధించినట్లు మంత్రి అన్నారు. ప్రతి ఎకరానికి 51 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం రైతులకు అందిస్తుందని అన్నారు. పంటల మార్పిడి చేసుకోలేకపోతే రైతులు ఇబ్బందులు పడతారని, ధాన్యం కొనుగోలును కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తున్నదని తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో వరి పంట వేయకపోతే డబ్బులు ఇస్తున్నారని అన్నారు. యూరియా అధిక వాడకం వల్ల పంజాబ్ లో క్యాన్సర్ ఎక్కువ అయిందని, ప్రస్తుతం మన దగ్గర కూడా యూరియా ఎక్కువగా వాడుతున్నామని దీనివల్ల నష్టాలు వస్తాయని అన్నారు. పంటల మార్పిడి విధానం రైతులు తప్పని సరిగా అనుసరించాలని లేని పక్షంలో చాలా నష్టాలు వస్తాయని మంత్రి అప్రమత్తం చేశారు. మల్టీ నేషనల్ కంపెనీ గోద్రెజ్ వ్యవసాయ ఉత్పత్తులపై దృష్టి సారించిందని, ఏపీలో గతంలోనే ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఖమ్మంలో ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ తో పాటు ఇక్కడ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ నెల 22న సిద్దిపేట జిల్లాలో సీఎం రేవంత్ చేతుల మీదుగా జరిగే నూతనంగా నిర్మించిన నర్మేట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్స వానికి రైతులందరూ వెళ్లాలని, అక్కడ 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని అన్నారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు కంపెనీలకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా సహకారం అందిస్తామని అన్నారు. సీడ్ గార్డెనింగ్ కోసం రైతుల దగ్గర్నుంచి భూమి తీసుకునే సమయంలో వారు సంతోషంగా ఉండేలా పరిహారం అందించాలని మంత్రి ఆదేశించారు. సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ రైతాంగానికి ఉపయోగపడుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. అకాల వర్షాలు, కరువు కాటకాలకు తట్టుకొని నిలబడే పంట ఆయిల్ పామ్ అని అన్నారు. మిర్చి, మొక్క జొన్న, చివరికి వరిలో కూడా అంతర్ పంట కింద సాగు చేసి మొదటి 3 సంవత్సరాలు ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ధాన్యం పంట సాగు వైపు కాకుండా వక్క, జాజి, ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటల వైపు రైతులు దృష్టికి సారించాలని అన్నారు. కష్టాలు లేకుండా తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం వచ్చే పంట ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ మాత్రమేనని అన్నారు. సీడ్ గార్డెనింగ్కు సంబంధించి ఫ్యాక్టరీ సమీపంలో ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం రైతులను ఒప్పించి నెలాఖరు నాటికి సేకరణ చేయాలని అన్నారు. ఫ్యాక్టరీ వద్ద రోడ్లు, సబ్ స్టేషన్ సకాలంలో అందేలా చూడాలని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రావడం ద్వారా రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ త్వరగా పూర్తి చేసుకొని ప్రారంభించుకునే విధంగా అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో క్రమంగా పెరుగుతుందని, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక రైతాంగానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, తహశీల్దార్ నారపోగు అరుణ, ప్రాజెక్ట్ డిజిఎం., సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



నెక్కొండ, మార్చి 15, ప్రభాతవార్త

ఇటీవల నెక్కొండ మండలకాంగ్రెస్ పార్టీ కోశాధికారి కొల్లి వెంకటసుబ్బారెడ్డి రెండవ తమ్ముడు కొల్లి రమణారెడ్డి మరణించగా ఆదివారం వారి దశదిన కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డిహాజరై చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యేతో పాటు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, చల్లా శ్రీపాల్ రెడ్డి, మాజీ పీఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ గ్రామ 1వ వార్డ్ సభ్యులు మెరుగు విజయ్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్ చల్లా పాపిరెడ్డి, గరికపాటి కృష్ణ రావు, కొనిజెటి బిక్షపతి, కొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి, గుంటూరు భూపాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి, రెడ్డివనం యాకంతం, నంగునూరి భాస్కర్ రావు, ఇదునూరి ప్రభాకర్, బత్తుల సుబ్బారెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మువ్వా వెంకటేష్‌రెడ్డి, గుంటూపల్లి ప్రభాకర్ రావు, దుగ్గి వెంకటరెడ్డి, మూసినా సారయ్య, గట్ల వరుణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి మహిళా మృతి

ఖానాపురం, మార్చి 15, ప్రభాతవార్త

గడ్డి మందు తాగి మహిళ మృతిచెందిన సంఘటన రంగాపు రం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం రంగాపురం గ్రామానికి చెందిన కొంతం లక్ష్మి(30) నర్సంపేటలో పూల షాపులో పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేదని సొంత గ్రామంలోని డ్రాక్రా గ్రూపు నుండి లోను తీసుకొని గత మూడు నెలలుగా చెల్లించడం లేదని గ్రూప్ సభ్యులు తన ఇంటిమీదకి వచ్చి తీనరవంగా తిట్టడంతో మనస్థాపానికి గురై గడ్డిమందు తాగి చికిత్స తీసుకుంటూ మృతిచెందిందని మృతురాలి భర్త రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## అంఖిత భావంతో పనిచేసిన



## ఉపాధ్యాయులను ఎప్పుడు మరువరు

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు అంఖిత భావంతో పనిచేసిన వారిని ఎప్పుడు మరిచిపోమని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు అన్నారు. మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో ఆదివారం కమలాదేవి పదవివిరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు మదిలో ఉంచుకుంటారన్నారు. పదవి విరమణ అనేది ఒక బాధ్యత అన్నారు. విద్యార్థులకు విద్యాబోధన అందించిన గురువులను సన్మానం చేయడం ఎంతో అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి లక్ష్మి, ఉపాధ్యాయులు మధుసూదన్, రామ్‌చందర్, అశోక్, పాల్గొన్నారు.

## నూతనవదూవరుల ఆశీర్వదించిన సర్పంచ్

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త

నాచినపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శోభ- నరేష్‌రెడ్డి దంపతుల కూతురు సృజనరెడ్డి వివాహం గిర్నిబావి కనిష్క ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. సర్పంచ్ పెండ్యాల రాజు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. నూతన దంపతులకు చీర, 10016 అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు జంగ రంగారెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, నాయకులు ఓరుగంటి అశోక్,

## పాతముగ్ధుంపురం పంచాయతీ సిబ్బందికి సన్మానం



చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ననుమాస కర్ణాకర్‌గౌడ్ ఉపసర్పంచ్ అలువాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సిబ్బందికి శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య నివారణ గ్రామాభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అలాంటి వారు నిరంతరం పనిచేస్తూ ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్టూరి లక్ష్మాచారి, జన్ను రమేష్, మాదాసి అనిత, రమేష్, పటాన్ హసీనాయాకుబ్, కారోబార్ కల్వచర్ల సాంబయ్య, నాంపెల్లి కుమార్, నాంపెల్లి ఐలుమల్లు మేకల రాజు, మాదాసి సువర్ణ, మిషన్ భగీరథ ఆపరేటర్ గంగిడి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన జడ్పీఫ్లోర్‌లీడర్



నెక్కొండ, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని మడిపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ స్వాతి రమేష్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బైక్ ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో వారిని పలువురు ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు మరియు మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మడిపెల్లి గ్రామానికి వెళ్లి తేజావత్ స్వాతి రమేష్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, కామ్రేడ్ వెంకన్న, మడిపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తేజావత్ కిషన్, తేజావత్ జేపాల్, తేజావత్ శ్రీధర్, తేజావత్ రాజశేఖర్, యువ నాయకులు శ్రవణ్ కుమార్, తిప్పని సుభాష్, అభి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకంఠమహేశ్వర యూత్ కమిటి ఎన్నిక

చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో శ్రీకంఠమహేశ్వర యూత్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం చేపట్టారు. అధ్యక్షులుగా బండారి దిలీప్,





ఉపాధ్యక్షులుగా మంచిక ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ననుమాస అజయ్, కోశాధికారిగా ననుమాస రాజేంద్రప్రసాద్‌లు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దొనికల హరీష్, కార్యదర్శిగా ననుమాస పవన్, ప్రచార కార్యదర్శిగా మంచిక సాయికుమార్, జాయింట్ సెక్రటరిగా మంచిక మణిదీప్, నాగపూరి రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరిగా మంచిక కర్ణాకర్, ననుమాస వినిత్, దొనికల భార్గవ్‌లు ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సభ్యులుగా చిర్ర నాగరాజు, కారుపోతుల రాజ్‌కుమార్, గోపగాని రాజ్‌కుమార్, ననుమాస బాలకృష్ణ, దొనికెల వీరభాస్కర్, వీరగోని సతీష్, తాళ్లపెల్లి జయప్రకాష్, ముత్యాల వినయ్, ఆకుల అభిలాష్‌లు ఉన్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా ననుమాస వీరభాస్కర్‌గౌడ్, ముఖ్య సలహాదారులుగా ననుమాస నర్సయ్య, బండారి సత్యంలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గౌడ కులసంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## నర్సంపేటలో యువ డాక్టర్ మృతి -అనుమానస్పద స్థితిలో కలకలం

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో ఓ ప్రైవేటు యువ డాక్టర్ అనుమానస్పద మృతి కలకలం రేపిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పట్టణంలో డాక్టర్ దంపతులైన ఏ.శశిధర్‌రెడ్డి సిందూరలు శశిమల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వీరిరువురు శనివారం సాయంత్రం కొమ్మాల జాతరకు పోయి వచ్చారు. తాను ఆసుపత్రిలో పడుకుంటానని చెప్పి శశిధర్‌రెడ్డి వెళ్లిపోయాడు. తెల్లిరి ఉదయం 8గంటలు అయినప్పటికి డాక్టర్ ఇంటికి రాకపోవడంతో అనుమానంతో ఆసుపత్రికి వెళ్లి చూడగా శశిధర్‌రెడ్డి బెడ్డుపైన్నే మృతిచెంది ఉన్నాడు. దీంతో శశిధర్‌రెడ్డి ది గుండె పోటా ఆత్మహత్యా మరేమా కారణాలు ఉన్నాయా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానిక పోలిసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త



జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు స్థలాన్ని కేటాయించాలని వం వ మ్మా దా వ్ర రం సరనపంచ్ గోగుల శ్రీనివాస్ రెడ్డికి వివేకనంద గ్రూడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లొల్లాటి రమేష్, కార్యవర్గం వినతిపత్రం అందించారు. ఆయనతో పాటు గ్రామంలోనీ మూడు ప్రధాన పార్టీల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డె కృష్ణంరాజుకి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆడేపు రాజుకి, బిజెపి పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన రాంరాజుకి పలు అంశాలపై వినతి పత్రం అందించారు. జాతీయ నాయకులు, యువతలో స్ఫూర్తి నింపిన నాయకుల విగ్రహల ఏర్పాటుకు స్థల కేటాయించాలని, గ్రామంలో ఇటీవల దోమలబెడద అధికంగా ఉన్నకారణంగా తక్షణ చర్యగా ఫాగింగ్ చేయించాలన్నారు. గ్రామంలో కోతులు, కుక్కల నివారణ గురించి మరోసారి విన్నవించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు లోల్లాటి రమేష్, ఉపాధ్యక్షులు పెంచాల దేవేందర్, బోడిగే బాలు, సహాయ కార్యదర్శి పెరుమండ్ల మనోహర్, ప్రచార కార్యదర్శి గడ్డే శివ, గ్రామస్థులు గడ్డే సాంబయ్య, శ్రీరామోజు గురుమూర్తి, ఆడేపు శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల చిన్నారిపై అఘాయిత్యం

ఖానాపురం, మార్చి 15, ప్రభాతవార్త

ముక్కుపచ్చలారని ఐదు సంవత్సరాల చిన్నారిపై ఓ వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన మండలంలోని ఒక గ్రామంలో శనివారం రోజు చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం ఓ గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారికి చాక్లేట్లు కొనిస్తానని మాయమాటలు చెప్పి అగాయిత్యానికి పాల్పడటంతో చిన్నారని ఏడ్డుకుంటూ వెళ్లి కుటుంబ సభ్యులకు తెలియడంతో కుటుంబ సభ్యులు ఆ వ్యక్తిని పట్టుకొని చితక బాది స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. చిన్నారిని నర్సంపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సను అందిస్తున్నట్లు చిన్నారి పరిస్థితి విషమంగానే ఉందని తెలిసింది. ఈలాంటి సంఘటనలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సన్మానం

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని పోనకల్ గ్రామంలో ఆదివారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను స్థానిక సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గ్రామంలో డ్రైనేజిని కాల్వలను శుభ్రం చేయడంతో వైరస్ ధరిచేరకుండా ఉంటుందన్నారు. గ్రామాలు శుభ్రంగా ఉంటాయన్నారు. కార్మికులు ఎంతో పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెట్టుపల్లి శివాజీ, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతపై పోరువీరులకు గౌరవం...

## కార్మికులకు వైద్య పరీక్షలు, కిట్ల పంపిణీ....

పలిమెల, మార్చి 15, ప్రభాతవారనత

మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల పరిశుభ్రతను కాపాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే కీలక బాధ్యతను నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ప్రభుత్వం చేపట్టిన ఖిప్రజాపాలన-ప్రగతి ప్రణాళికఖి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో కార్మికుల సేవలను అభినందిస్తూ వారికి ప్రత్యేకంగా గౌరవం అందజేశారు. గ్రామాలను శుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారు ముందుండి పనిచేస్తున్నారని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిని పరిశీలించారు. అనంతరం వారికి



శానిటేషన్ కిట్లు అందజేసి వారి సేవలను ప్రశంసించారు. గ్రామాల పరిశుభ్రతకు నిరంతరం కృషి చేస్తున్న కార్మికుల శ్రమ సమాజానికి ఎంతో మేలుచేస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి...

కాళేశ్వరంలో ఘనంగా సన్మానం..

– ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత వైద్య శిబిరం



**మహాదేవపూర్, మార్చి 15, ప్రభాతవార్త** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం 10వ రోజు కాళేశ్వరం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల సేవలను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కొనియాడారు. కార్మికుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల సమన్వయంతో పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు కార్మికులకు బిపి, షుగర్ వంటి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వృత్తిరీత్యా ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్య సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వార్డు సభ్యులు పానెం సంతోష్, నిట్టూరి మహేష్, రెవెల్లి రాకేష్, రహీమ బేగం, బొల్లం రాజశేఖర్, కారోబార్ సాయి, మెడికల్ సిబ్బంది మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ ఈద్‌ఉల్ ఫితర్‌కు

## 5 రోజుల సెలవులు ప్రకటించాలి..

తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి డిమాండ్

**మహాదేవపూర్, మార్చి 15, ప్రభాతవార్త** ముస్లింల అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఐదు రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి డిస్ట్రిక్ట్ వాయిస్ ప్రెసిడెంట్ ఎండి అమీన్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంజాన్ పండుగ ముస్లింలకు అత్యంత ముఖ్యమైనదని, ఈ పండుగను తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామాల్లో జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారని ఎండి అమీన్ తెలిపారు. పండుగ ప్రయాణాలకు సమయం అవసరమని, ఉద్యోగ, ఉపాధి కారణాల వల్ల నగరాల్లో నివసిస్తున్న వేలాది మంది ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకోవడానికి తమ స్వగ్రామాలకు వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. కేవలం ఒక్కరోజు సెలవుతో ఇది సాధ్యం కాదని పేర్కొన్న ఎండి



అమీన్, దసరా, సంక్రాంతి పండుగల సందర్భంగా సెలవులు ఇచ్చినట్లే రంజాన్ పండుగకు ముందు రెండు రోజులు మరియు పండుగ తర్వాత రెండు రోజులు కలిపి మొత్తం ఐదు రోజుల సెలవులను అధికారికంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. దూర ప్రాంతాలకు ప్రయాణం చేసే పేద, మధ్యతరగతి కార్మికులు, ఉద్యోగులకు ఈ సెలవులు ఎంతో ఉపశమనంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గంగా జమున తాజీబ్ సంప్రదాయానికి అనుగుణంగా అందరికీ సమాన గౌరవం ఇవ్వడం అవసరమని, మైనారిటీ మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తక్షణమే ఉత్తరాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# పెద్దంపేటలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక...

పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం...

సిబ్బంది సేవలు వెలకట్టలేనివి...

సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్



**మహాదేవపూర్, మార్చి 15, ప్రభాతవార్త** గ్రామ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న సిబ్బంది సేవలను గుర్తించడం అభినందనీయమని పెద్దంపేట సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దంపేట గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్ గారు మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే గ్రామం ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ ప్రజలు పాల్గొని సిబ్బందిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కుదురుపల్లిలో పారిశుద్ధ్య కార్మికులకు

## ఘన సన్మానం..

కిట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి



**మహాదేవపూర్, మార్చి 15, ప్రభాతవార్త** గ్రామస్తుల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని కుదురు పల్లి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి కొనియాడారు. ఆదివారం మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం కార్మికుల రక్షణ మరియు పని సౌలభ్యం కోసం ప్రత్యేక పారిశుధ్య కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సమ్మిరెడ్డి మాట్లాడుతూ... గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కష్టాన్ని గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యతని పేర్కొన్నారు. కార్మికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, వారు మరింత ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు మారమేన రాజయ్య, మాదరి మధు, గోగుల మాధవి ప్రవీణ్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# మల్లన్న దేవుని ఆలయంలో

## ఆధ్యాత్మిక మహోత్సవం...

మహాదేవపూర్, మార్చి 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలోని గోదావరి ఒడ్డున వెలసిన మల్లన్న దేవుని ఆలయంలో ఆదివారం ఘనంగా మల్లన్న దేవుని పట్నాలు, బోనాలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవం గ్రామవాసులకు అనుపమమైన ఆనందాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులతో పట్నాలు నిర్వహించి మల్లన్న దేవునికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. భక్తులు డప్పులు, చప్పుళ్ల మధ్య శివశక్తుల పూనకాలతో భవిష్యవాణులు వినిపించారు. ఈ భవిష్యవాణులు గ్రామస్తులలో ఆశలతో పాటు భక్తి భావాలను మరింత ఉద్దీపించాయి. మల్లన్న దేవుని ఆశీస్సులతో ఈ ఉత్సవం విజయవంతం కావడం గ్రామంలోని ఐక్యతను మరింత బలోపేతం చేసింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాటారం అంబేద్కర్ కూడలి వద్ద

## కాన్సిరాం జయంతి వేడుకలు...

కాటారం, మార్చి 15, ప్రభాతవార్త



కాటారం అంబేద్కర్ కూడలి వద్ద బహుజన రాజ్యాధికార కాంక్షలు నిజం చేసిన మహనీయుడు మాన్యవర్ కాన్సిరాం జయంతి వేడుకలు కాటారం బహుజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాటారం సర్పంచ్ పంతకాని సదువలి మాట్లాడుతూ..1992లో కాన్సిరాంతో వేదిక పంచుకోవడం తమ జీవితంలో గొప్ప అదృష్టమని, ఆయన స్ఫూర్తితో బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి కాన్సిరాం కలలు నిజం చేద్దామని పిలుపునిచ్చారు. వార్డు సభ్యులు మానెం రాజబాబు గారు మాట్లాడుతూ..పేద ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన కాన్సిరాం జయంతి మంథని నియోజకవర్గం కాటారంలో నిర్వహించడం అందరి అదృష్టమని, బహుజన సిద్ధాంతం కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ రఫీ మాట్లాడుతూ..మన కోసం పోరాడిన మహనీయులను నిత్యం స్మరించుకోవాలని, పేదల కోసం పోరాడిన వీరులను తలచుకునే ఈ రోజు ఆనందకరమైనదని చెప్పారు. బారాసా అధికార ప్రతినిధి నాయకులు జక్కు శ్రావణ్ మాట్లాడుతూ..ఈ ప్రాంతంలో కొంతమంది రాజకీయ నాయకుల చరిత్ర తప్ప మరొక మహనీయుని చరిత్ర తెలియకుండా కుట్రలు చేశారని, కానీ అరచేతినీ అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరులా మహనీయుల చరిత్ర గుండెలకు చేరుతుందని, ఎవరూ ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో మానెం రాజబాబు, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బోడరాజు, బొబ్బిలి వెంకన్న, సంజీవని సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టే సతీష్, ఎమ్మార్పిస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ రఫీ, బిఎస్పీ సీనియర్ నాయకులు బొడ్డు రాజబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మన మల్లారెడ్డి, బహుజన యువ నాయకులు గోనె మహేష్, జాడీ శేఖర్, శ్రీరాముల రజనీకాంత్ పాల్గొన్నారు.

## జీపీ కార్మికులకు ప్రొటెక్షన్ కిట్ అందచేత



**నర్మెట, మార్చి 15 ప్రభాతవార్త :**

నర్మెట మండలంలో పలుగ్రామాలలో ఆదివారం పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానం చేశారు. ఇందులో భాగంగా హెల్త్‌క్యాంపు నిర్వహించి గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్యశాఖ వారిచే చెకప్ చేయించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, నూనె, ప్రొటెక్షన్ కిట్ అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ ఉప సర్పంచ్ కొలేపాకస్వామి, వార్డు సభ్యులు తుప్పుడు శ్రావణి, గోరంతల స్వాతి, గుర్రాల పద్మ, కొన్నే యదలక్ష్మీ, కూకట్ల మమత, కొలేపాక యాదగిరి, పొన్నం బాలకృష్ణ, బండి నాగరాజు, చెప్యాల మైపాల్‌రెడ్డి, పాతూరి ప్రశాంత్, నిమ్మకంటి బాపురాజు డాక్టర్ సిద్ధార్థరెడ్డి, ఎంపీఓ వెంకట మల్లికార్జున్, సూపర్వైజర్ భాగ్య, పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఏఎన్ఎంలు సుల్తానా, కరుణ, ఆశ వర్కర్లు శ్వేత, మంగ, చంద్రకళ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు ప్రమాదబీమా



**తరిగొప్పుల, మార్చి 15 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తరిగొప్పుల మండలంలోని అంకుశపూర్ గ్రామ పారిశుధ్య కార్మికులను సర్పంచ్ బైకని రమ బాలరాజ్ శాలువాతో ఆదివారం ఘనంగా సన్మానించారు. సిబ్బంది అందరికి ప్రమాద బీమాపాలసీ కోసం పోస్ట్ ఆఫీసులో డబ్బులు జమ చేశారు. గ్రామ పారిశుధ్యంపై కార్మికుల సేవలు మరువలేనివని పేర్కొంటూ, గ్రామ పారిశుద్ధ కార్మికురాలు ఏదునూరి శశికల ఉత్తమసేవ గుర్తించి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్య లింగం, మాదాసు బిక్షపతి, సంతోష్, కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**- సోలిపురంలో జీపీ సిబ్బందికి ఆరోగ్యపరీక్షలు..:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని సోలిపురం ఆదివారం గ్రామ సర్పంచ్ దండెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య రక్షణ కిట్లు అందజేశారు. ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ దేవేందర్ బాబు బృందంతో (ఏఎన్ఎం2, ఆశ వర్కర్స్) కలిసి సిబ్బంది స్వరూప, రాకేష్ ,రామ్ చందర్, రాజు, శాంతమ్మలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విమల, గ్రామ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజాపాలన- ప్రగతి హెల్త్‌చెకప్



**బచ్చన్నపేట, మార్చి 15 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని 26పంచాయతీల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మమతా బాయ్ మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో ప్రభుత్వం ప్రజల చెంతకే వైద్యసేవలను అందిస్తోందని, గ్రామస్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ ప్రసన్నకృష్ణ, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మచక్ర అవార్డు అందుకున్న గుమ్మడవెల్లి సోమన్న



**దేవరుప్పుల, మార్చి 15 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ తెలంగాణ ఉద్యమకారుడు గుమ్మడవెల్లి సోమన్న ఆదివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో పద్మ చక్ర అవార్డు అందుకున్నారు. శ్రీ ప్రగతి ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సినీ డైరెక్టర్ దైవజ్ఞ శర్మ అవార్డును సోమన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులకు సోమన్న కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, ఉద్యమకారుడు కాశబోయిన యాకన్న, మాజీ వార్డ్ మెంబర్ సులుగురి మహేష్, గువ్వల నరసింహ, కంపాటి సైదులు, గుమ్మడవెల్లి సందీప్, అమృతం అనిల్, తుమ్మ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికులకు ఘన సన్మానం



**దేవరుప్పుల, మార్చి 15 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రంతోపాటు మండలంలోని పలుగ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులను ఆదివారం ఆయా గ్రామసర్పంచులు ఘనంగా సన్మానించారు. ప్రతీనిత్యం క్రమంతప్పకుండా గ్రామాన్ని అన్నివిధాల శుద్ధిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం చేయాలనే ఆదేశాల మేరకు ఆయా గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్, వార్డుసభ్యులు కలిసి కార్మికులను ఘనంగా సన్మానించారు. కామారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చింతరవి, పంచాయతీ కార్యదర్శి మాహమ్మద్ రిజ్వాన్, సీరాజ్, ఉపసర్పంచ్ పులిపంపుల భాస్కర్, వార్డు సభ్యులు చింత లక్ష్మయ్య, సీతారాంపురంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బస్వఎలేంద్ర, ఉపసర్పంచ్ కుమార్, ఏఎన్ఎం సరిత పాల్గొన్నారు.

## ఆలయం లో ఘనంగా లక్ష పుష్పార్చన



**యాదగిరిగుట్ట మార్చ్ 15 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం లో ఏకాదశి సందర్భంగాలక్ష పుష్పా ర్చనను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆలయ అర్చకులు నిర్వహిం చిన ఈ లక్ష పుష్పర్చన లో చంపక, మల్లికా, గులాబీ మందారం, వంటి అనేక పుష్పలతో గర్భాలయం లో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చనను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామీ అమ్మ వార్ల కు పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాల ను ధరింప చేశారు. వివిధ రకాల పుష్పలతో శోభయ మానంగా అలంకారం చేసి ప్రత్యేక పీఠం పై అధిష్టింప చేసి స్వామి వారి అష్టోత్తర శత నామాలతో లక్ష పుష్పార్చన గావించారు. సాయంత్రం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేక సేవలో అధిష్టింప చేసి మంగళ వాయిద్యాలతో, ఆలయ అర్చకులు చదివే వేద మంత్రాలైన పంచ సూక్తాలు, పంచోపనిషత్తులు, దశ శాంతులు మొదలైన వేద మంత్రాలను పటిస్తూ ఆలయ తిరుమాడ వీదులలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమం లో కమీషనర్ హనుమంత్ రావు, ఈ ఓ భవాని శంకర్, ఏఈఓ రఘు, ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రా చార్యులు, శ్రీనాధ చార్యులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి



**దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త**

నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చునని చైతన్య పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు అనుమాండ్ల ఈశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం చైతన్య పురుషుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఎలుగొండ శ్రీనివాస్ కుటుంబానికి భార్య అరుణకు పొదుపులు, బోనస్, ఇన్సురెన్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్దకు వెళ్లి ఎక్కువ వడ్డీతో రుణాలు తీసుకోవద్దన్నారు. పురుషుల సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.83788లు అందజేశారు. సంఘంలో సభ్యత్వం పొంది బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కోరెం చంద్రమోహన్, పాలకవర్గం సభ్యులు విఘ్నేశ్వర్, ఎర్ర రఘు, కుమారస్వామి, సౌడారపు కొమురెల్లి, షరీఫ్, గణకులు దండు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు-కొలతల చట్టం ఉల్లంఘనపై ఆకస్మిక తనిఖీలు -10 మందిపై కేసులు నమోదు



**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో తూనికలు-కొలతల చట్టం అమలు పై జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి వరంగల్ మనోహర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ డెలివరీ ఆటోల్లో బరువు, పెట్రోల్ పంపులు, బంగారు దుకాణాలు, కిరాణా షాపులు, చికెన్, మటన్ మరియు చేపల దుకాణాలను పరిశీలించి తూనికలు, కొలతలు సక్రమంగా వినియోగిస్తున్నారో లేదో తనిఖీ చేశారు. తనిఖీలలో తూనికలు-కొలతల చట్టం నిబంధనలు ఉల్లంఘించిన కిరాణా, చికెన్, మటన్, చేపల దుకాణాలపై మొత్తం 10 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్ మాట్లాడుతూ వ్యాపారులు తూనికలు-కొలతల చట్టం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వినియోగదారులకు న్యాయం జరిగేలా సరైన కొలతలతో వస్తువులు విక్రయించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జీపీ సిబ్బందికి ఘన సన్మానం

**చిల్పూర్, మార్చి 15 ప్రభాతవార్త :**



శ్రీపతిపల్లి గ్రామ సర్పంచ్ నీల కర్ణాకర్ ఆదివారం గ్రామ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అలాగే సిబ్బందికి స్టీల్ వాటర్ బాటిల్స్, క్యాప్స్, గ్లౌజ్‌లు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్ణాకర్, కార్యదర్శి అశ్విని, ఉప సర్పంచ్ మాలోత్ శ్రీలత, వార్డ్ సభ్యులు భవాని, సంబరాజు, రమేష్, బాలరాజు, గ్రామ సిబ్బంది, వానేష్, రాజు, లింగం, రాకేష్, రాధికా తదితరులు పాల్గొన్నారు.

# పగిడిద్దరాజు మహాజాతర తేదీలు ఖరారు

జూన్ 9 నుంచి జాతర ప్రారంభం.

ఎదిర గ్రామంలో నాలుగు రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు.





**వెంకటాపురం, ప్రభాత వార్త.** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర గ్రామంలో వేంచేసి ఉన్న ఆదివాసీల కులదైవం శ్రీ పగిడిద్దరాజు మహాజాతర తేదీలను కమిటీ సభ్యులు అధికారికంగా ఖరారు చేశారు. జాతర నిర్వహణపై ఆదివారం దేవాలయం ఆవరణలో కీలక సర్వసభ్య సమావేశం నిర్వహించి కార్యక్రమాల వివరాలను ప్రకటించారు. జూన్ 9న ఉదయం 10 గంటల నుంచి మండమేలుగు కార్యక్రమాలతో మహాజాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. జూన్ 10 సాయంత్రం 4 గంటలకు శ్రీ పగిడిద్దరాజు, శ్రీ పిడగరాజు, శ్రీ ధర్మరాజు పుట్టి దేవతలను కాముల చెరువు గుట్టల గుహ (బెడం) నుండి తీసుకురావడం జరుగుతుందని, అనంతరం సాయంత్రం 5 గంటలకు భక్తిశ్రద్ధలతో ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 11న సాయంత్రం 4 గంటలకు సూరవీడు సమీపంలోని గోదావరి నదిలో గంగస్నానాలు నిర్వహించి, రాత్రి 3 గంటలకు గుడి మెలుగుట కార్యక్రమం ఉంటుంది. తెల్లవారుజామున 4 గంటలకు దేవతలకు ధూపదీప నైవేద్యాలు, హారాల సమర్పణ జరగనుంది. జూన్ 12న ఉదయం 8 గంటల నుంచి భక్తులు తమ మొక్కుబడులు, ముడుపులను దేవతలకు సమర్పించుకోవచ్చని తెలిపారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు పుట్టి దేవతలను తిరిగి కాముల చెరువు గుట్ట గుహ (బెడం)కు చేర్చడంతో మహాజాతర ముగుస్తుందని కమిటీ సభ్యులు వెల్లడించారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాజాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పగిడిద్దరాజు జాతర కమిటీ సభ్యులు, నాల్గో గట్టు, మూడో గట్టు వంశస్తులు, తలపతి పర్శిక తిరుపతి రావు, ఎదిర గ్రామ సర్పంచ్ పర్శిక శ్రీలత, పర్శిక సూర్యరావు, కారం వెంకటేశ్వరరావు, పర్సక నాగేశ్వరరావు, పర్శిక కనకయ్య, రేసు ఆదినారాయణ, కల్లూరి ప్రసాద్, కల్లూరి జయబాబు, కల్లూరి బొర్రయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, రేసు విజయ్, పోలిబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వచ్చిన ముఖ్య ప్రతినిధులు, భక్తులు కూడా హాజరయ్యారు.

# కలెక్టర్ గారు మీరే మాకు దిక్కు.

లారీ ఓనర్ల జీవనోపాధిపై ప్రైవేటు టెండర్ల కత్తి.

రోడ్డున పడుతున్న 500 మంది కార్మికుల కుటుంబాలు.

కలెక్టర్ చొరచూపితేనే సమస్య పరిష్కారం అంటున్న

ములుగు జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త.** ములుగు జిల్లా ఐకేపీ ట్రాన్స్ పోర్ట్( రవాణా ) ములుగు జిల్లా లారీ ఓనర్స్ కలెక్టర్ గారు మీరే మాకు దిక్కు అంటూ కన్నీటిపరతమవుతున్నారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించే కాంట్రాక్టు ప్రైవేటు కాంట్రాక్టర్ కి దక్కడంతో లారీ ఓనర్స్ అసోసియేషన్ కు సంబందించిన 500కుటుంబాలు లారీ యాజమాన్యం, డ్రైవర్లు రోడ్డున పడ్డారు. ములుగు జిల్లా వ్యాప్తంగా రబీ వరి పంట సంబంధించిన రవాణా టెండర్లు ప్రైవేటు కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. తక్కువ ధరకే స్థానిక ములుగు



MULUGU DISTRICT LORRY OWNERS WELFARE ASSOCIATION

జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు టెండర్ వేసినా అసోసియేషన్ పై పోటీగా ప్రైవేట్ కాంట్రాక్టర్ టెండర్ వేసినారు. ఈ టెండర్స్ ప్రైవేట్ వారికీ దక్కినచో ములుగు జిల్లా లారీ యజమానులు, స్థానిక డ్రైవర్లు కి జీవనోపాధి కోల్పోతారనీ ములుగు జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోడె.రాంబాబు, బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఖాదర్ ఆవేదన చెందారు. స్థానికంగా ఉన్న లారీ అసోసియేషన్ కి ప్రాముఖ్యత ఇచ్చి ఈ టెండర్ ములుగు జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ కే వచ్చే విధముగా చూడాలని ములుగు జిల్లా కలెక్టర్ ను కోరారు.

# జనాభా లెక్కలు కచ్చితంగా చేయాలి

దేశ అభివృద్ధికి గణాంకాలు కీలకం

– కలెక్టర్ దివాక ర టి.ఎస్.

**ములుగు, జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** దేశ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ పథకాల రూపకల్పనలో జనాభా లెక్కలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. 2027 జనాభా లెక్కల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2027 జనాభా లెక్కల్లు కార్యక్రమంలో భాగంగా ఫేజ్1 హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ పై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణం, నివాస పరిస్థితులు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలతో పాటు మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ప్రతి ఇంటిని సందర్శించి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇళ్ల మ్యాపింగ్ చేసి ప్రతి ఇంటికి నెంబర్ కేటాయించాలని, సమాచార సేకరణను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. మొదటిసారిగా జనాభా లెక్కలు డిజిటల్ పద్ధతిలో నిర్వహించే అవకాశముండటంతో హెచ్‌ఎల్‌వో మొబైల్ యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జనగణన శాఖ అధికారులు హోబాలాల్, సరళ, డిఇఓ సిద్ధార్థ్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ముస్లింలకు రంజాన్ తోఫా

మత సామరస్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది

- మంత్రి సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** మత సామరస్యానికి, లౌకిక వాదానికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పాల్గొని ముస్లిం సోదరులకు "ఈద్ కా తోఫా" అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ రాజ్యాంగ లౌకిక స్ఫూర్తిని ప్రభుత్వం కాపాడుతుందని తెలిపారు. విద్వేషాలు కాకుండా సోదర భావంతో పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్పర్సన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయాలకు ఎమర్జెన్సీ టీమ్

.ఎస్ఈ ఏ. ఆనందం.

ములుగు సర్కిల్‌లో

ప్రత్యేక వాహనాలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** భారీ వర్షాలు, ఈదురుగాలులు లేదా సాంకేతిక కారణాలతో ఏర్పడే విద్యుత్ అంతరాయాలను త్వరగా పరిష్కరించేందుకు ములుగు సర్కిల్‌లో ప్రత్యేక చర్యలు చేపట్టామని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. ఆనందం తెలిపారు. సర్కిల్ పరిధిలో ఒక ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనం, మూడు బృందాలను వినియోగిస్తున్నామని చెప్పారు. సబ్‌డివిజన్ స్థాయిలో నాలుగు వాహనాలను సిద్ధంగా ఉంచి అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. వాహనాల్లో విద్యుత్ లైన్ మరమ్మత్తులకు అవసరమైన సామగ్రి ముందుగానే ఏర్పాటు చేసి, జీపీఆర్ఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా సమస్య ఉన్న ప్రాంతానికి వెంటనే బృందాలను పంపుతున్నామని తెలిపారు. విద్యుత్ సమస్యల కోసం వినియోగదారులు 1912 టోల్‌ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని, ఈ సేవ 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఎస్ఈ పేర్కొన్నారు.

## పరకాలలో సమస్యల తిష్ట..

**(పరకాల ప్రభాతవార్త )**

పారిశుధ్యం కోసం ఓ ప్రత్యేక వ్యవస్థ.. ఇందుకోసం సెపరేటుగా అధికారులు, సిబ్బంది.. వీరందరికీ కలిపి నెలకొచ్చేసరికి రూ.లక్షల్లో జీతాలు. మరోవైపు పట్టణ పరిశుభ్రత కోసం రూ.కోట్లలో చెల్లింపులు.. ఇదంతా ఓ పద్ధతి ప్రకారం జరుగుతున్నా పట్టణాల్లో పారిశుధ్యం మాత్రం అస్తవ్యస్తంగా తయారైంది. పట్టణంలో డ్రైనేజీలు సరిగా లేక మురుగు నీరంతా రోడ్లపైకి వస్తుంటే.. ఉన్న చోట మాత్రం సిబ్బంది కాలువలను శుభ్రం చేయడం లేదు. దీంతో జన జీవనం ఇబ్బందికరంగా మారింది. వ్యాధులు ప్రబలి ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. పరకాలలో కాలనీలు కంపుకొడుతుంటే పట్టణవాసుల కష్టాలు కూడా అన్నీఇన్నీ కావు.కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గానికి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారింది. పరకాల పట్టణంలో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణంలో డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి.మున్సిపాలిటీలో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది.మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడంలేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది.పరకాలలో సమస్యల తిష్ట..పరకాల పట్టణంలో మున్సిపల్ కొత్త పాలకవర్గానికి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. పట్టణంలో పారిశుద్ధ్య



నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. చెత్త వాహనాలు మరమ్మతులు లేక మూలన పడ్డాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. పట్టణంలో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. గడిచిన ఏడాది కాలంలో అభివృద్ధి మాట దేవుడెరుగు, కనీసం అక్కడి పుల్ల తీసి ఇక్కడ పెట్టిన దాఖలాలు లేవుఅన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందంగా...పరకాల మున్సిపాలిటీకి ఏడాదికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంటి పన్నుల రూపంలో తమ ముక్కులు పిండి వసూలు చేస్తున్నప్పటికీ వసతులు మాత్రం శూన్యం అని అంటున్నారు. పట్టణంలోని రహదారులు గుంతలతో, తేలిన కంకర రాళ్లతో వాహనాలు నడిపే పరిస్థితి లేకుండా పోయింది. ఇక మురికి కాల్వల సంగతి చెప్పనవసరం లేదు. సకాలంలో కాల్వలు శుభ్రం చేయక పోవడంతో వండు పేరుకుపోయి నిల్వ ఉండడంతో కంపు కొడుతున్నాయి. వారానికి ఒకసారైనా మున్సిపల్ ఉన్నతాధికారి కనీస పర్యవేక్షణ లేదని ఈ పరిస్థితిలో సిబ్బంది ఎలా పని చేస్తారనే విమర్శ వినిపిస్తుంది. .

## బహుజనుల జీవితాలలో వెలుగులు నింపిన సూర్యుడు మాన్యశ్రీ కాన్షిరామ్

**మార్చి 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భారతదేశంలో బహుజన రాజ్యాధికార పితామహుడు బహుజనుల జీవితాలలో వెలుగు నింపిన సూర్యుడు మాన్యశ్రీ కాన్షిరామ్ అని కాకతీయ మెడికల్ కళాశాల అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ గారే కరుణాకర్ అన్నారు. బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భీమారం లోని జాగృతి మహిళ డిగ్రీ కళాశాలలో బహుజన విద్యార్థి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్షిరామ్ 92వ జయంతి సభను నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా కాకతీయ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, పిల్లల వైద్య నిపుణులు డా.గారే కరుణాకర్ హాజరై ముందుగా కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాన్షిరామ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదల కోసం చేసిన త్యాగం గొప్పదని దళిత బహుజన గిరిజన అగ్రవర్ణ పేదల కోసం 1984లో బహుజన సమాజ్ పార్టీ ని స్థాపించి ఈ దేశ రాజకీయాలను శాసించే స్థాయికి తీసుకువచ్చిన గొప్ప రాజనీతి తెలిసిన రాజకీయ దురందరుడని అన్నారు. దేశంలో నీలి రాజ్య స్థాపనకు దేశం మొత్తం సైకిలు పై తిరిగి భారతదేశంలోనే అతి పెద్ద



రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో నీలి రాజ్యాన్ని స్థాపించి ఒక సాధారణమైన మహిళ అయిన మాయవతిని ముఖ్యమంత్రి పీఠంపై నాలుగు సార్లు కూర్చోబెట్టిన గొప్ప సంకల్ప దార్శనికుడని ఆయన ఒక సోషల్ ఇంజినీర్ మరియు పొలిటికల్ సైంటిస్ట్ అని డా.బి.ఆర్ అంబెడ్కర్ ఆశయ సాధనకు అసలు సిసలు వారసుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం కె.యూ అధ్యక్షులు భాశిపాక ఉమేష్, సంఘ నాయకులు కడదారపు నవీన్, బాషిపక తరుణ్, గడ్డం కృష్ణ కాంత్, ఆత్రం సునీల్, విష్ణు, శ్రీధర్, వెంకటేష్, సాయి కుమార్, సూర్య, కుమార్, తిలక్, నవ్య, శ్రావణి, చందన, భవాని, ప్రియ దర్శిని వందలాది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎస్టీల పాత్ర మరువలేం

**మార్చి 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

టీజీఎస్‌ఆర్టిసి ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ లో భాగంగా ఉన్న ఎస్టి ల పాత్ర మరువలేమని ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ జోన్ కన్వీనర్ గడ్డం తిరుపతి అన్నారు. ఆదివారం హైదరాబాద్ కుషాయిగూడ లో ఉన్నటువంటి కెన్ర ఫంక్షన్ హాల్ లో టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లో భాగంగా ఉన్న ఎస్టి సామాజిక వర్గం వారి యొక్క ఆత్మగౌరవ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశం పీవీ రమణ నేషనల్ ఎస్టీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ బట్టు రాజన్న నాయక్, రాష్ట్ర నాయకులు భట్టు స్వామి , కరీంనగర్ జోనల్ కార్యదర్శి లచ్చురా నాయక్ , రంగారెడ్డి రీజినల్ అధ్యక్షులు సూర్య నాయక్ , సికింద్రాబాద్ రీజినల్ సెక్రటరీ బిబి సింగ్ , నిజాంబాద్ రీజినల్ సెక్రెటరీ మధు , నల్లగొండ రీజినల్ ప్రెసిడెంట్ కె. ఆల్ నాయక్, రాష్ట్ర మహిళా నాయకురాలు కోమల, ముఖ్య నాయకులు పాల్గొని అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం తిరుపతి కరీంనగర్ జోనల్ కన్వీనర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (2409/90) లో 36 సంవత్సరాల నుండి సంఘం సాధించిన హక్కులలో ఎస్టీ ఉద్యోగుల వాటా వారి ప్రాతినిధ్యం పాత్ర మరువలేదు, అసోసియేషన్ ఆఫీసు సాధించడంలో కానీ , ఎస్సీ ఎస్టీ కమిషన్ తీసుకురావడంలో కానీ , కళాభవన్లో అంబేద్కర్ ఉత్సవాలు జరపడంలో కానీ ఈ యొక్క సంఘం చైర్మన్ రాజయ్య నాయక పాత్ర మరువలేనిది, కానీ ఈ యొక్క అసోసియేషన్లో ఎస్టీలకు రావాల్సిన న్యాయమైన సముచితమైన పదవుల వాటా దక్కలేదు అని తెలియజేస్తూ, న్యాయబద్ధంగా వారికి జనాభా నిష్పత్తి ప్రకారం 9 శాతం ఉన్నటువంటి ఎస్టీల వాట ప్రకారం వారికి రాష్ట్రా జనరల్ సెక్రెటరీ అవకాశం రావాల్సి ఉంది. ఈ సంఘంలో ఐదు పర్సెంట్ వాటా ఉన్నవారు 20 సంవత్సరాలు జనరల్ సెక్రెటరీగా కొనసాగినారు , 9 శాతం మరొక వర్గం వాటా కలిగిన వారు 10 సంవత్సరాలు జనరల్ సెక్రెటరీగా కొనసాగినప్పుడు , అదే 9 శాతం వాటా కలిగి ఉన్న ఎస్టీలకు న్యాయబద్ధంగా వారికి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అవకాశపు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. అలా ఇవ్వని పక్షంలో ఈ సంఘంలో ఉన్నటువంటి వారి వాటా కొరకు పోరాటం ద్వారా వారికి రావాల్సిన అవకాశాన్ని తీసుకోవాలి అని తెలుపుతూ విడిపోవడం అనే ప్రతిపాదనను విరమించుకోవాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది రిటైర్ అయిన నాయకులు సర్వీస్ లో ఉన్నటువంటి ఇతర నాయకులకు అవకాశాలు ఇవ్వకుండా ఈ సంఘానికి గుదిబండ లాగా మారి సంఘం అస్తిత్వానికి, మనుగడకే పెనుముప్పుగా పరిణమించారని సంఘము యొక్క డాక్యుమెంట్లను కూడా మనుగడలో లేకుండా నిర్వీర్యం చేసి మేనేజ్మెంట్ ముందు అప్రకటిత నాయకులుగా వారికి వారే ప్రకటించుకుంటూ మేనేజ్మెంట్ ముందు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల హక్కులను పనంగా పెడుతూన్నారు. ఇలాంటి వారి పట్ల ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు జాగ్రత్తతో ఉండాలని , ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు కలిసికట్టుగా ఉండి ఇలాంటి వారికి కార్మికుల సమక్షంలో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు ఇవ్వడం జరిగింది. విడిపోకుండా ఉండి కలిసికట్టుగా హక్కుల సాధన కోసం సంఘం మరగడం కోసం పాటుపడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్టీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయం తెలియజేయడం జరిగింది.






## మల్టీపర్పస్ వర్కర్స్‌కు సన్మానం



**ధర్మసాగర్, మార్చి 15 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మల్టీపర్పస్ వర్కర్స్‌కు ఘనంగా సన్మానం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ వారికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మినేని రమా రగోతం రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో మల్టీపర్పస్ వర్కర్స్ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య, శుభ్రత మరియు ఇతర సేవలను అందించడంలో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి వర్మ, గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి బొలిశెట్టి భాస్కర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసి పనులు ప్రారంభించిన సర్పంచ్

**ధర్మసాగర్, మార్చి 15 (ప్రభాతవార్త)**

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అప్పాల సృజనఅశోక్ దంపతుల గృహ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా ఆదివారం ముగ్గు పోసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు గృహ సౌకర్యం కల్పించాలనే లక్ష ్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కీర్తి సత్యపాల్ రెడ్డి

**శాయంపేట,మార్చి 15,(ప్రభాతవార్త):**



శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో బోయిని పద్మ-సారంగపాణి దంపతుల కుమారుడు రాకేష్ - ప్రవళిక వివాహానికి బీజేపీ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.అలాగే మైలారం గ్రామంలో ఏసీపీ చల్ల పద్మాదేవారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి - స్నేహ వివాహానికి హాజరయ్యారు. అనంతరం బీజేపీ యువమోర్చా జిల్లా నాయకుడు కొత్తపెల్లి శ్రీకాంత్ నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ "కూసం రాజమోళి" మరణం పట్ల గ్రామస్తులతీవ్రసంతాపం .

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోని గంగాదేవి పల్లిలోఇటీవల గుండెపోటుతో కన్నుమూసిన "అపరచాణిక్యుని ఆత్మకు" శాంతి చేకూరాలని ఆకాంక్షి స్తూ వీవో కమిటీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు, గ్రామస్తులు కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు...చేతుల్లో కొవ్వొత్తులు



పట్టుకుని గ్రామంలో నిశ్శబ్దంగా సాగిన ఈ ర్యాలీ దివంగత నాయకుడికి గౌరవ నివాళుల అర్పణ అని చెప్పవచ్చు. ఈర్యాలిలో "అమర్ హై రాజమోళి'.. అంటూ నినాదాలు చేస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు.గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయనను ప్రజలు గుర్తు చేసుకున్నారు. గంగదేవిపల్లిని ఆదర్శ గ్రామంగా నిలబెట్టడంలో ఆయన పాత్ర విశేషమని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండేవారని గ్రామస్తులు పేర్కొన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఖికూసం స్వరూప -రమేష్, ఉపసర్పంచ్ మెడిద ప్రశాంత్.., క్రమేడ్ గోనే కుమారస్వామి.., ..సి.ఏ. పెండ్లి జనార్ధన్. గ్రామ పెద్దలు, వీవో కమిటీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వాగ్దేవిలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

వరంగల్ సిటి మార్చి15 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట సమీ పంలో గల




వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వార్షికోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ము ఖ్య అతిదులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జనగాం ఎ మ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా పీహెచ్డీ చేసిన విద్యార్థులకు మెమొంటోలు ప్రధానం చేశారు.అలాగే ఎన్ బిసి,స్పోర్ట్స్,ఎన్ ఎస్ఎస్ విభా గంలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.అనం తరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి.

## మనుగొండ గ్రామ ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ముప్పు.

### 11కెవి విద్యుత్తు బాధిత కుటుంబాలు.

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోని మనుగొండ గ్రామంలోఒక కుటుంబం ఇంటి స్లాబ్పైన ఇనుప స్తంభం ఏర్పాటు చేసి దానిపైనుండి 11 కేవీ హై వోల్టేజ్ విద్యుత్ లైన్ తీసుకెళ్లడం విద్యుత్ శాఖ యొక్క అత్యంత మూర్ఖత్వంగా భావిస్తున్న మనుగొండ గ్రామ ప్రజలు.ముఖ్యంగా వర్షాకాలంలో కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉండడంతో బాధిత కుటుంబాలు భయాందోళనలో జీవిస్తున్నాయి.ఇది కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య కాదు. మనుగొండ గ్రామంలో పలు కుటుంబాల సమస్య. ఇబ్బంది పడుతున్న కుటుంబాలు, ఆయా ప్రదేశాలు .1తోట పాప2యగోదాసి కుమార్3.గోదాసి శ్రీశైలం ఇలా గ్రామములోని 21 మంది ఇండ్ల పైన నుంచి హై వోల్టేజ్ లైన్ వెళ్లడం ద్వారా ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు.మరొక ఆందోళనకరమైన విషయం ఏమి టంటే అంగన్వాడి స్కూలు, శివాలయం, కమ్యూనిటీ హాల్ ప్రదేశాలపై నుంచి కూడా11 కె.వి లైన్ వెళ్లడం .ప్రజల భద్రతను పాటు పడాల్సి న ప్రభుత్వ శాఖలు ఇలాంటి ప్రమాదకర పరిస్థితిని పట్టించుకోకుండా ఉండటం తీవ్రమైననిరక్ష్యంఅనిఅన్నారు. ఒకవేళ ఎలాంటి ప్రమాదం జరిగినా సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవు. కాబట్టి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఈ 11 కేవీ లైన్ను సురక్షితమైన ప్రదేశానికి మార్చి గ్రామ ప్రజల ప్రాణ భద్రతలను చేపట్టాలి.దీనిని ఏమాత్రం నిరక్ష్యం చేసిన జిల్లా కలెక్టర్ , ఉన్నత విద్యుత్ శాఖ అధికారుల, దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాల్సి వస్తుంది. అధికారులు అసలు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే పరిస్థితిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహింబోమని అన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై నిరసన

### మార్చి 16న నిరసన లో పాల్గొని విజయవంతం చేయండి

### టిఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ

వరంగల్ సిటి మార్చి15 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కస్తూర్బా గాంధీ బాలికావిద్యాలయాలు (కేజీబీవీ),అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు(యు ఆర్ ఎస్),సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. సోమవారం రోజున జిల్లా



కేంద్రంలో జరిగే నిరసన లో కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్,సి సుజన్ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ,యుఆర్ఎస్ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయ,ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని,వారి సర్వీస్లను క్రమబద్ధీకరించాలని, రెగ్యులర్ ఉద్యోగుల తో సహా సమానంగా సెలవులు ఇవ్వాలని అన్నారు.అలాగే వార్షిక ఇంక్రిమెంట్లు,హెల్త్ కార్డ్స్,సమ్మె కాలానికి వేతనం ను మంజూరు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## కమ్యూనిటీ నాలెడ్జ్ సెంటర్ ను ప్రారంభిస్తున్న అంపశయ్య నవీన్

వరంగల్ సిటి మార్చి15 ప్రభాతవార్త

విద్యార్థులను విజ్ఞానంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ నాలెడ్జ్ సెంటర్ నిరంతరం విజ్ఞాన కేంద్రంగా విరజిల్లాలని కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ అన్నారు.ఆదివారం వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో రిటైర్డ్ కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు కందగట్ల ప్రకాష్ ఆధ్వర్యంలో నెలకొల్పిన కమ్యూనిటీ నాలెడ్జ్ సెంటర్ ను అంపశయ్య నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అంపశయ్య నవీన్ మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయులు కందగట్ల ప్రకాష్ ఒక గొప్ప లక్ష్యంతో విజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తూ వారిని ఉన్నత శిఖరాల వైపు నడిపించేందుకు తీసుకున్న నిర్ణయం గొప్ప విషయమని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు వచ్చిన కూడా లక్ష్యసాధనలో వెనుకడుగు వేయకుండా అన్ని రంగాలలో విద్యార్థులను ముందుకు తీసుకుపోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ రచయిత గంట రాంరెడ్డి మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే సదుద్దేశంతో కందగట్ల ప్రకాష్ పూనుకోవడం అభినందనీయమని అన్నారు.ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ల ద్వారా కలుగుతున్నటువంటి లాభం కంటే నష్టమే ఎక్కువ అనే విషయాన్ని వివరించారు.ఈ నాలెడ్జ్ సెంటర్ ద్వారా విద్యార్థులను విలువలతో కూడిన విజ్ఞానాన్ని అందించే విధంగా ముందుకు సాగాలన్నారు. కళాకారులు వల్లంపట్ల నాగేశ్వరరావు,రిటైర్డ్ అధ్యాపకులు మెట్టు రవీందర్,ఎడమ శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడుతూ ఒక మంచి ఆలోచనతో విద్యార్థులకు పోటీ పరీక్షల్లోనే కాకుండా వారు నిత్యం ఎలాంటి సమస్యలు వచ్చినా ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి నాలెడ్జి సెంటర్ ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.






## ప్లాస్టిక్ ని వదిలేద్దాం, ప్రకృతిని కాపాడుదాం

### ఓ సిటీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్

వరంగల్ సిటి మార్చి15 ప్రభాతవార్త

ఓ సిటీ, వరంగల్ లో ఆదివారం ఉదయం 06.00 గంటల నుండి 09.00 గంటల వరకు ప్లాస్టిక్ ను వదిలేద్దాం పకృతిని కాపాడుదాం అని



మూడవసారి స్వచ్ఛ ఓ సిటీ ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ కార్యక్రమం ఓ సిటీ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్, బొగ్గుల శ్రీనివాసరెడ్డి కార్యదర్శి, బజ్జూరు వేణుగోపాల్ ట్రెజరర్ గార్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాలనీలో ర్యాలీ నిర్వహించడమైనది. అధిక సంఖ్యలో పాల్గొన్న కాలనీవాసులు కొసమెరుపు ఏమిటంటే ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం.ఓ సిటీ యువ నాయకుడు పాల జగన్మోహన్ కూడా పాల్గొని అందరిని ఉత్తేజపరిచినాడు.

## ఏ వై ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కాన్సీరాం జయంతి వేడుకలు .

చిట్యాల, మార్చి 15 ప్రభాతవార్త :

మండ కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో మాన్య శ్రీ కాన్సి రాం గారి 92వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరిగాయి. కాన్సి రాం చిత్ర పటానికి పూల మాల వేశారు. కార్యక్రమానికి రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం అందించుటకు అహర్నిశలు కృషి చేసి తన జీవితాన్ని అర్పించిన త్యాగశీలి మాన్యవర్ కాన్సీ రామ్ అని అన్నారు. రాజకీయ వేత్త , సామాజిక సంస్కర్త, సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన కులాలను సంఘటితం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. బహుజన సమాజ్ పార్టీనీ స్థాపించి, బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించుటకు సైకిల్ పై తిరిగి ఉత్తర ప్రదేశ్ లో మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్సి రాందే అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం బహుజనులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్, ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ ,అంబేద్కర్ సంఘం నాయకులు గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, పుల్ల రాయ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకర జీవితమే లక్ష్యంగా వైద్యశిబిరానికి శ్రీకారం

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ**

**జనగామ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం జనగామ పట్టణంలోగల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు, కార్యాలయ ఉద్యోగులకు జిల్లా ఆరోగ్యశాఖ వారి సమన్వయంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ముఖ్య అతిథిగా సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ వైద్యపరీక్షలు చేసి తీవ్రస్థాయిలో చికిత్స అవసరం ఉన్నవారిని జిల్లా ఆసుపత్రికి సిఫారసు చేయాలన్నారు. అలాగే అవసరం అయిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మందులు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్



మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. తదనంతరం జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో పంచాయతి సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, శిబిరాన్ని నిర్వహిస్తున్న తీరు, అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో గల వార్డు సభ్యులకు, మల్టీ పర్పస్ వర్కర్లకు అన్ని రకాల పరీక్షలను నిర్వహించి, వచ్చే వైద్య నివేదికలకు అనుగుణంగా చికిత్సను అందించాలని సూచించారు. అలాగే పంచాయతీ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది అందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని, తగిన పరీక్షలు, చికిత్సలను ఉచితంగా పొందాలన్నారు. పారిశుధ్య కార్మికులు వారి విధి నిర్వహణలో భాగంగా తరచుగా పలు రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వీరి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డి. మహేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డా. అశోక్ కుమార్, డిప్యూటి డీఎంహెచ్ఓ, ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, జవాన్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..!

**- బొమ్మకూరు- మంగలిబండకు గోదావరి నీళ్లు తీసుకొచ్చా..!!**

**- యాసంగి వరకు సాగునీరు అందించే బాధ్యత నాది**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**రఘునాథపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :**

మంగలిబండ తండాతోపాటు చుట్టుపక్కల తండాల రైతులకు సాగునీరు అందించేందుకు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొని కాలువలు బాగు చేసుకొని ఈరోజు బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మంగలిబండ తండావరకు గోదావరి జలాలు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని మంగలిబండతండా వద్ద బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మంగలిబండతండా వరకు కాలువ ద్వారా సాగునీరు వచ్చిన సందర్భంగా రైతులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గోదావరి జలాలకు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మంగలి బండ తండా వరకు 20లక్షల రూపాయలతో కాలువలో పూడికతీత, చెట్ల తొలగింపు వంటి మరమ్మత్తులు చేయడం ద్వారా ఈ రోజు మంగలి బండతండాకు గోదావరి జలాలు తీసుకురాగలిగామని తెలిపారు. వచ్చేనెల రోజులు ఆగకుండా నీళ్లు వస్తాయని తెలిపారు. తండాల రైతులకు యాసంగి పంట పూర్తి అయ్యే వరకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రైతుల సహకారంతోనే నీళ్లు తీసుకురావడం సాధ్యం అయిందని అన్నారు. కాలువ ద్వారా నష్టపోయినా రైతులకు నష్టపరిహారం ఇప్పించే బాధ్యత నాదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మంగలి బండ తండాలో కొత్త మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేస్తానని తెలిపారు. అలాగే గిరిజన కమ్యూనిటీ హాల్‌తోపాటు 20ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. అంతకు ముందు మంగలిబండతండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు మూడు రవీందర్ కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్‌చేసి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మేకల్ నరేందర్, కోళ్ల రవిగౌడ్, సర్పంచ్ రామ్‌చందర్, కుంకీస్, ప్రకాష్‌రెడ్డి తోటకూరి రమేష్, అల్లిబిల్లి కృష్ణ, ముప్పిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

---

## పారిశుధ్య కార్మికులను సన్మానించిన పాలకవర్గం

**రఘునాథపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామ పంచాయితీలో సర్పంచ్



డ్యాగల రాజశేఖర్ ఆధ్వర్యంలో పరిశుధ్య కార్మికులు డేగల యాదగిరి స్వామి, గాదె శంకర్, పసుల నాగరాజు, కొత్తపల్లి సునీత, టేకులపల్లి ఉపేందర్ లను ఆదివారం గ్రామ పాలకవర్గం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్ డ్యాగల, ఉపసర్పంచ్ కొమురయ్య, సెక్రటరీ రమేష్, వార్డు సభ్యులు వనజ, ఉపేందర్ ,లక్ష్మణ్, ప్రేమలత, చంద్రకళ, బోళ్ల బాలరాజ్, వికాస మండలి అధ్యక్షులు గాదె ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల వేణు కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

– మేకలగట్టు జీపీలో...:

మేకలగట్టు గ్రామపంచాయతీలో సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ ఇల్లందుల రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో ఆశా వర్కర్లతో కలిసి గ్రామ ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, ఉప సర్పంచ్ పండుగ హరీష్, వార్డు సభ్యులు బొమ్మెన భరత్, వంగాల రజిత, చెవ్వఉషాశ్రీ, లింగాల రజిత, కొలిపాక సునీత, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్, ఆశా వర్కర్ల బృందం పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు సన్మానం



**బచ్చన్నపేట, మార్చి 15 ప్రభాతవార్త :**

99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో మండలంలోని 26గ్రామపంచాయితీలలో గ్రామ పారిశుధ్య కార్మికులను ఆయా గ్రామపంచాయతి సర్పంచులను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో పారిశుధ్యంపై దృష్టి పెట్టి వీధులను పరిశుభ్రం చేస్తున్న మల్టీపర్పస్ కార్మికుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడుతున్న మల్టీపర్పస్ కార్మికులకు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ప్రతీ వీధుల్లో తిరుగుతూ ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని తీసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర ఎంతో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు,ఆరోగ్య,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామి వార్షికోత్సవ వేడుకలు

**తరిగొప్పుల, మార్చి 15 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక చెన్నకేశవస్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ మూడురోజుల వేడుకలలో భాగంగా రెండవ రోజు ఆదివారం ఉదయం చెన్నకేశవ మూల మంత్ర హవానా పూజ నిర్వహించారు. 19మంది జంట దంపతులు హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి చెప్పాలా సతీష్‌శర్మ, గ్రామ సర్పంచ్ అర్జున జ్యోతి మధుసూదన్‌రెడ్డి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ట్రాఫిక్ సూచికబోర్డుల ఏర్పాటు



**జనగామ టౌన్, మార్చి 15 ప్రభాతవార్త :**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జనగామ పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ తెలిపారు. జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేందర్ నాయక్ పర్యవేక్షణలో సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు, ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం అవసరమైన చోట ట్రాఫిక్ సూచిక బోర్డుల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు బృందం జనగామ పట్టణంలోని ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి ఆ ప్రాంతాలలో వాహనదారులకు ముందస్తు హెచ్చరికలు అందించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకోసం అవసరమైన ట్రాఫిక్ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, వాహనదారుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించడం, లేన్ డిసిప్లిన్ పాటించడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు భద్రతకు సహకరించాలని పోలీస్‌లు కోరారు.

## అమ్మబావి ఉప్పలమ్మ తల్లికి లక్షపుష్పార్చన

**జనగామ కల్చరల్, మార్చి 15 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని అమ్మబావి వద్దగల శ్రీ ఉప్పలమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం మహిళలు కలిసి విష్ణు లలిత సహస్రనామాలను పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి సమర్పించిన పూలు, పండ్లు, నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. మహిళలు అధికసంఖ్యలో బోనం ఎత్తుకుని వచ్చి ఉప్పలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## సిబ్బంది సేవలు మరువలేనివి



**కొడకండ్ల, మార్చి 15 ప్రభాతవార్త :**

కొడకండ్ల గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది సేవలు మరువలేనివి అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని జీపీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం జీపీ సిబ్బందికి ఆమె ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు చేసి వారికి పరిశుభ్రత, ఆరోగ్యంకోసం కోట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ షన్న, వార్డు మెంబర్లు , ఆరోగ్య శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలు, గ్రీన్ ల్యాండ్ స్థలాలు కబ్జా అవుతుంటే ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే అనేక సంవత్సరాల నుండి కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితులు కూడా లేవు దోమలు, పాములు, మంచినీటి సౌకర్యాలు, కరెంట్ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటు జీవనం సాగిస్తున్నారన్నారు. అదే పెద్దలు పలుకుపడి డబ్బున్న వ్యక్తులు ప్రభుత్వ భూమిలో అంతస్తులమీద అంతస్తులు కడుతుంటే, వారి




దగ్గర ముడుపులు తీసుకొని అనుమతులు లేవని చెప్తూనే వారి అక్రమ నిర్మాణాలకు లోపాయికారంగా సహకారం చేస్తున్నారని అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అధికారులకు ముడుపులు ఇచ్చి ప్రభుత్వ భూమిలో అంతస్తులమీద అంతస్తులు కట్టుకోవచ్చు అని మీకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా మేము చూసుకుంటాం అని కబ్జా దారులకు అధికారులు బరోసా ఇస్తున్నారని అన్నారు. గ్రీన్ ల్యాండ్ స్థలాలను కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసుకొని కొనుగోలు అమ్మకాలకు పాల్పడుతున్నారని వారి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి పిర్యాదు చేసి గ్రీన్ ల్యాండ్ స్థలాలు కాపాడతామని అన్నారు. పట్టణంలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిని వట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పై జిల్లా కలెక్టర్ తో పాటు దిదిలి లో పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు గ్రీన్ ల్యాండ్ స్థలాలు కబ్జా కాకుండా సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బెంబేలి మలహాల్ రావు, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఇప్ప సతీశ్, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు హక్కులు సాధించాలి

**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

వినియోగదారులు హక్కులు సాధించాలని వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఆదివారం ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా వినియోగ దారుల సమాచార కేంద్రము కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వినియోగదారులు హక్కులు సాధించాలి వ్యాపార మార్కెట్‌లో అవినీతి,అక్రమాలను అంతమొందించాలని నినాదాలు ఇస్తూ కరపత్రాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రసీదు ఉన్న ఏ వస్తువుకైనా ,సేవకైనా అన్యాయం,అసౌకర్యం జరిగితే ఒక్క పైసా ఖర్చు లేకుండా (5 లక్షల వరకూ)90 నుండి 150 రోజుల్లో ఖర్చులు వడ్డీతో సహా కన్స్యూమర్ కోర్టు (కమీషన్)లో పొందవచ్చునని అన్నారు. వస్తువులలో నకిలీలు,కల్తీలు, ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువ ఉన్నా, వస్తువులపై గడువు అయిపోయాక అమ్మినా,మరియు ఫ్రిజ్ లు, కూలర్ లు, ఏ సీ లు కొని వారంటీ,గ్యారంటీ సమయంలో పాడైతే అమ్మకం దారు పట్టించుకోకున్నా,అట్లే ఆసుపత్రి సేవల్లో,ప్రయాణ సౌకర్యాల్లో బస్సు,రైళ్లు,విమానాల్లో లోపం జరిగినా సినిమా హాల్ లలో లోపం,విద్యుత్ ,ఇన్సూరెన్సులలో,ఎక్కడ అన్యాయం జరిగినా మన జిల్లా వినియోగదారుల కోర్టు లో కేసు ఆన్ లైన్లో గానీ స్వయంగా గాని ఫిర్యాదు చేస్తే 90 నుండి 150 రోజుల్లో మనకు జరిగిన నష్టం,అన్యాయానికి అసలుకు పరిహారం,ఖర్చులు,వడ్డీలు,మనకు మానసిక బాధకు అన్నీ కలిపి మనకు కన్స్యూమర్ కోర్టు



(కమీషన్ )ఇప్పిస్తుందని అన్నారు. తర్వాత జిల్లా వినియోగదారుల ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ఏ వస్తువు కొన్నా సేవలు పొందినా రసీదు తప్పని సరి తీసుకోవాలన్నారు. వినియోగదారుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1915 కు గాని,1800 11 1915 కూగాని వాట్సప్ 8800001915 కు గాని సలహాలకు ఫిర్యాదు చేయాలనుకుంటే వాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బోయిన వెంకటస్వామి, వెంకటా చారి,గణేష్,ఫిరోజ్ ఖాన్ కొమురయ్య సభ్యులు పాల్గొన్నారు.

# భోజనశాల షెడ్డు నిర్మాణం ఏర్పాటుకై భూమి పూజ

**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగరకొండ మధు శంకర్ ఆధ్వర్యంలో భక్తుల సురక్షిత ఏర్పాట్లలో భోజనశాల వసతి షెడ్డు ఏర్పాటుకై భూమి పూజ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. షెడ్డు దాతత దోమ కుంట్ల సదానందం సుమతి దంపతుల కూతురు అల్లుడు జూలూరి రాజేంద్రప్రసాద్ జ్యోతి ఆర్యన్ వారి కుటుంబ సభ్యులు సహకారంతో భోజనశాల షెడ్డు నిర్మాణంలో భూమి పూజలు నిర్వహించగా అర్చకులు గూడ రామకృష్ణ వేదమంత్రాలు చాలా పూజ నిర్వహణలో భూమి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ



ఆలయంలో మండల పూజ మహోత్సవాలు పండుగ పర్వదినాలలో జరుగు వేదిక ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు రావడం సంతోషంగా భావిస్తూ అనేక కార్యక్రమాలలో జరుగు మహా అన్నదాన ప్రసాద వితరణలో భక్తులకు సౌకర్యం అర్థం భోజనశాల షెడ్డు ఏర్పాటులో దాతలకు కృతజ్ఞత తెలియపరుస్తూ భక్తులు అధిక సంఖ్యలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదాపూర్ చంద్రశేఖరం, శ్రీరామ్ ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్, వాస్తు సమ్మయ్య, బండారుపల్లి చెంచారావు, వజినేపెల్లి వెంకటేశ్వర్లు, పిన్న రామనాథం, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ వేణు, వజినేపెల్లి శ్రీనివాస్, కోమండ్ల భూపాల్ రావు, పబ్బా రమేష్, చిలువేరు వెంకటరాజ్యం, మిడిదొడ్డి బాబురావు, మదెనపల్లి సత్యనారాయణ, చేకిలం కృష్ణమూర్తి, శ్రీరాం కిరణ్, చింతల సాంబరెడ్డి గిరగాని సాంబయ్యగౌడ్, మల్యాల రాజు దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**

అక్కల్‌చెడ గ్రామ శివారు హర్యానాయక్‌తండాలో ఆదివారం సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఈజీఎస్ నిధుల ద్వారా రోడ్డు మజూరి అయింది. అట్టి రోడ్డు పనులను కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అద్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాల్లో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ



పార్టీ అధ్యక్షుడు వ్రలిచేంర రాజేందర్, బానోతు వీరన్న నాయక్, ఇస్లావత్ స్వరూప వీరు, బాదావత్ పెద్ద వేరు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక రామక్క, చందర్, తేజావత్ శివ, బాదావత్ బాలు, భూక్య రాజేందర్, భద్రు, భూక్య రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త



## పత్తినాయక్‌తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**

మండలంలోని పత్తినాయక్‌తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేపట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన జాటోతు శాంతి రామ్‌చంద్‌కు నూతన గృహం మంజూరి అయింది. అట్టి పనులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ భూమి పూజ చేపట్టారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్ని రవినాయక్, గ్రామ ఉపసర్పంచ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, జాటోతు స్వామినాయక్, దారావత్ రాములు, లింగస్వామి, భద్రు, బీమ్లు, దయ్యాల రాజు, రమేష్, దామోదర్, దిలీప్, రఘు, ప్రసాద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం




**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలో నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనుగౌడ్, సులోచన దంపతుల కుమారుడు దొంతి కార్తిక్‌గౌడ్ సాయిరచన వివాహ వేడుకలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కంది కృష్ణచైతన్యరెడ్డి, చీకటి ఓదేలు, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, బొంత శ్రీను, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, కుండె కుమారస్వామి, మెంతుల రమేష్, తోట రాము తదితరులు పాల్గొన్నారు.


## వదూవరులను ఆశీర్వదించిన ఎంపిపి

**నెక్కొండ, మార్చి 15, ప్రభాతవార్త**



మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన తేజవత్ మంగమ్మ భీమ్ సింగ్ దంపతుల కుమారుడు రాజ్ కుమార్ – వనితల వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, ఈదునూరి వెంకన్న, మడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తేజావత్ కిషన్, తేజావత్ జేపాల్, తేజావత్ శ్రీధర్, తేజావత్ రాజశేఖర్, యువ నాయకులు శ్రవణ్ కుమార్, తిప్పని సుభాష్, అభి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్సిరాం మహారాజ్ 92వ జయంతి



**భూపాలపల్లి, మార్చి 15, ప్రభాతవార్త**

తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీజేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ దేశాల మేరకు బహుజన సిద్ధాంతకర్త రాజకీయ గౌతమ బుద్ధుడు కాన్సిరాం92 వ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు కొత్తూరి రవీందర్ మాట్లాడారు. భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను భూకంపాన్ని సృష్టించి సామాజిక రాజకీయ సాంస్కృతిక సమానత్వానికి పునాది వేసిన బహుజన యోధుడు మాన్య కాన్షిరాం అని కొనియాడారు. మహాత్మ పూలే,చత్రపతి సాహు మహారాజు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాన్ని మోస్తూ బహుజనులను ఉత్తరప్రదేశ్ లోఅధికారంలోకి తెచ్చిన మహానుభావుడు.. తెలంగాణ నుండి కాన్షీరాం వెంట 17 ఏండ్ల వయస్సు నుండే సామాజిక రాజకీయ ప్రయాణం చేసి వారి పైనే పీహెచ్డీ చేసిన డా. విశారదన్ మహారాజ్ బలహీన పడుతున్న కాన్షీరాం ఉద్యమాన్ని పునర్జీవింప చేయడానికి కాన్షీరాం మరణించిన రోజు ఐన అక్టోబర్ 9 న సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన మరియు భారత రాజ్యాంగ రక్షణ కోసం 2009 లో దళిత్ శక్తి ప్రోగ్రాం అనే సంఘాన్ని స్థాపించి, కాన్షీరాం వలె 14 సంవత్సరాల పాటు బలమైన సామాజిక రాజకీయ సాంస్కృతిక ఉద్యమాలతో తెలంగాణ కేంద్రంగా ఉన్న 90 బీసీ ఎస్సీ ఎస్టీ ల నామరూప గుణాల్లో మార్పు తీసుకొస్తూ బలమైన సైద్ధాంతిక నిర్మాణంతో, అమ్ముడుపోని మేధో తనంతో కూడిన క్యాడర్ ని తయారుచేసుకొని మరణం అంచులో ఉన్న కాన్షీరాం ఉద్యమానికి ప్రాణం పోశాడు. అందులో భాగంగానే 2012 లో యావత్ తెలంగాణ వ్యాప్తంగా 2,500 కిలోమీటర్ల సైకిల్ యాత్రలు, 14 అక్టోబర్ 2017 నుండి 14 ఏప్రిల్ 2018 వరకు 5,000 కిలోమీటర్ల మహా కాలి నడక, 15 మార్చి 2022 నుండి 30 ఏప్రిల్ 302023 వరకు 10,000 కిలోమీటర్లు స్వరాజ్య పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్రంలో 90 ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల్లో విప్లవాత్మకమైన సామాజిక రాజకీయ సాంస్కృతిక చైతన్యాన్ని రగిలించాడు. ఈ కార్యక్రమంలో సామల శ్రీనివాస్, కనకం మల్లయ్యా, జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద రమేష్ జిల్లా నాయకులు కోరళ్ళ శ్యామ్,పుల్ల అశోక్ చిర్ర శ్రీకాంత్, చిలుముల శేషి, చిలుముల వంశీ, చిలుముల కృష్ణ, చిలుముల రమేష్, పాల్ చరణ్, దొమ్మటి రవీందర్ చిలుముల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

**భూపాలపల్లి, మార్చి 15, ప్రభాతవార్త**



భూపాలపల్లి మండలం బావుసింగ్‌పల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. గ్రామానికి చెందిన బొడ్డు రమ రామయ్య పటేల్ కుమారుడు కార్తీక్ పటేల్ – కావ్యల వివాహం ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయాల నివారణకు ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాలు:

## ఎస్ఈ మల్సూర్ వెల్లడి




**భూపాలపల్లి, మార్చి 15, ప్రభాతవార్త**

ప్రకృతి విపత్తులైన భారీ వర్షాలు, ఈదురు గాలులు, సాంకేతిక కారణాల వల్ల విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందించేందుకు భూపాలపల్లి సర్కిల్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని బి మల్చూరు సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలో మూడు ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాలను, టీం ను కూడా వినియోగిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా సబ్‌డివిజన్ స్థాయిలో మూడు వాహనాలను సిద్ధంగా ఉంచి అత్యవసర పరిస్థితుల్లో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వాహనాల్లో విద్యుత్ లైన్ల మరమ్మత్తులకు అవసరమైన కండక్టర్లు, ఇన్సులేటర్లు, కేబుల్స్, టూల్స్ తదితర మెటీరియల్ ముందుగానే అందుబాటులో ఏర్పాటు చేసుకొని ,వాహనాలకు జిపిఆర్ఎస్ ఏర్పాటు చేయడంతో సమస్య ఏర్పడిన ప్రాంతానికి బృందాన్ని వెంటనే పంపించి వేగంగా సమస్యను పరిష్కరిస్తున్నామని ఎస్ ఈ వివరించారు. ఈ ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాల ద్వారా హఠాత్తుగా సంభవించే సమస్యలను పరిష్కరించడంలో ఎంతగానో దోహదపడుతూన్నాయని చెప్పారు . ఈఆర్టీ వాహనాల పై 1912 అని టోల్ ఫ్రీ నంబర్ ముద్రించి కూడా ఉంటుందని, ఎటువంటి సమస్యలకైనా 1912 నంబర్ లో సంప్రదిచాలి అని కోరారు , 24/7 ఈ టోల్ ఫ్రీ నంబర్ పనిచేస్తుందని వివరించారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించడంలో సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తోందని ఎస్ఈ వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇల్లు, అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి, మార్చి 15, ప్రభాతవార్త**



ఘనపూర్ మండలంలోని మైలారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మరియు అంగన్ వాడీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన నివాస సౌకర్యాలు, చిన్నారుల సంరక్షణ మరియు పోషణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అంగన్‌వాడీ భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ భూక్య సమ్మయ్య మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేషనల్ అవార్డు అందుకున్న భీమనాథుని సత్యనారాయణ

**భూపాలపల్లి, మార్చి 15, ప్రభాతవార్త**



బహుజన సాహితి అకాడమీ సేవా రత్న నేషనల్ అవార్డు 2026 సంవత్సర మునకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన భీమనాథుని సత్యనారాయణ అవార్డు అందుకున్నారు. భీమనాథుని సత్య నారాయణ జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాలో ఉన్న పద్మశాలి కులస్తులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ పద్మశాలి సంఘం లో నిత్యం సంఘం అభివృద్ధికి కృషి చేసిన అందుకు గాను మార్చి 15వ తేదిన ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించగా జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి యు. సుబ్రమనియన్, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ కుమారస్వామి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ.ఎస్.సి., ఎస్.టి., బి.సి. మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు.

# దుంప నర్సయ్య కు జాతీయ అవార్డు

**గణపురం (భూపాలపల్లి), మార్చి 15, ప్రభాతవార్త**

ఘనపూర్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన దుంప నర్సయ్య కు బహుజన సాహిత్య అకాడమీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి గారి ఆధ్వర్యంలో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా కొండ లక్ష్మణ్ బాపూజీ నేషనల్ అవార్డ్ శ్రీ గంధమనేని శివయ్య కృష్ణ రెడ్డి భవన్, తిరుపతిలో అందుకున్నారు. నర్సయ్య పద్మశాలి సంఘం చెల్పూర్ అధ్యక్షులుగా సంఘానికి సంఘం సభ్యులకు పద్మశాలిలా ఐక్యత కోసం ఎనలేని సేవలు అందించారు. సంఘం సభ్యులందరినీ గుర్తించి వారందరినీ ఒకే వేదికపైన సన్మానించటం జరిగింది. నర్సయ్య సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల .రాధాకృష్ణ ఈ అవార్డును తిరుపతిలో ప్రధానం చేసినారు .నర్సయ్య మాట్లాడుతూ నన్ను నమ్మి నా సేవలను గుర్తించి ఈ అవార్డ్ ఇచ్చినందుకు నా బాధ్యత మరిత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు ఖ్యాతం మహేందర్ ,సామల సుధాకర్, బండపెల్లి సుధాకర్, వంగ రవి, రమేష్, ఓదెల కుమారస్వామి, భీమనాదుని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

## ఒంటి పూట బడుల నేపథ్యం. ..ఎస్సై పోచంపల్లి సతీష్. ..పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు.



**చిట్యాల, మార్చి 15 ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నేటి నుండి ఒంటిపూట బడులు నిర్వహణ నేపథ్యంలో పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై పోచంపల్లి సతీష్ అన్నారు. ఆదివారం మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ఎండలు మండిపోతున్నాయని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగి తీవ్రస్థాయికి చేరుకున్నాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు ఆకతాయిలతో కలిసి ఈతల కోసం చెరువులు, వాగులు, బావులు వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఉంటాయని గుర్తు చేశారు. పిల్లలపై దృష్టి సారించి , బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మైనర్ బాల బాలికలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని అన్నారు. వాహనాలు నడుపుతూ పట్టుబడితే నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లల భద్రతను నిరంతరం పర్యవేక్షించి, వారికి మార్గ నిర్దేశం చేసే బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని ఎస్ఐ గుర్తు చేశారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతపై తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్సై సతీష్ కోరారు. పిల్లల భద్రతలపై ఎస్సై పలు సూచనలు చేయడం హర్షనీయమని విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్సై పోచంపల్లి సతీష్ కు కృతజ్ఞతలు తెలుపుచున్నారు.

# రేపటి నుండి కొండలమ్మ తల్లి జాతర

-ఎడ్లబండ్ల ప్రబలతో భక్తులు మొక్కుల చెల్లింపు ఆనవాయితీ

-నాలుగు రోజుల జాతరకు ఏర్పాట్లు పూర్తి

గార్ల,మార్చి15,ప్రభాతవార్త:



ప్రతి ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్గున బహుళ త్రయోదశి నుండి నాలుగు రోజుల పాటు ఆలయ ప్రాంగానలో కొండలమ్మ తల్లి జాతర వైభవంగా జరుపడం ఇక్కడ ఆనవాయితీ. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో వెలసి అశేష భక్తులకు ఇలవేల్పుగా పేరుగాంచిన కొండలమ్మ తల్లికి నాలుగు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్దలతో జాతరను నిర్వహిస్తారు. మండల చుట్టుప్రక్కల గ్రామాలే కాకుండా చుట్టూ ఉన్న నాలుగు జిల్లాలు ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలే కాకుండా హైద్రాబాద్ నుండి సైతం భక్తులు జాతరకు వచ్చి తల్లికి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకుంటారు. ఈ నెల 17న భక్తులు ఎండ్లబండ్ల ప్రబలతో వివిధ గ్రామాల నుండి బయలుదేరి ఆలయం చుట్టూ తిరుగుతూ భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకుంటారు. 18న ఆలయంలో అమ్మవారికి పూర్ణకుంభాలతో దీపారాధన జరుపుతారు. 19న ఉగాది పర్వదినం ఆలయంలో అమ్మవారికి నైవేద్యాల సమర్పణ, భజనేమండలి బృందంచే దేవతారాధన జరుపబడును. ముగింపు రోజు 20న ఆలయ ప్రాంగాణంలో భజన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపడుతాయని ఆలయ కమిటీ చైర్మన్ బూర్ల మల్లేష్‌గౌడ్ తెలిపారు.

### కొండలమ్మ తల్లి చరిత్ర..

14వ తశాబ్ధి కాలంలో కాకతీయులు ప్రతాపరుద్రుడు పరిపాలన కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. కాకతీయుల కాలంలో వరంగల్‌లో నిర్మించిన వెయ్యి స్తంభాల ఆలయ నిర్మాణ కాలంలోనే గార్ల మండలంలో కొండలమ్మ తల్లి ఆలయాన్ని అదే శిల్ప సంపదతో నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నాలుగు రోజుల పాటు వైభవంగా జాతర నిర్వహించుటకు స్థానిక ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తారు. త్రికూట ఆలయం శివాలయమైనప్పటికీ కాకతీయుల ఆరాద్య దైవంగా కొండలమ్మతల్లి ఆలయంగా పేరును మారుమోగించి పిలువసాగారని, కొండలమ్మ తల్లికి నూరు ఒక్క మంది అక్కా చెల్లెలు ఉన్నారని వారిలో కొండలమ్మ అందంగా ఉండడం మిగతా సొదరిమణులకు గిట్టకపోవడం, అందరు కలసి సమీప పరిసరాలను తిలకించడానికి వెళ్లి సమీప బావిలో నెట్టివేశారని, అంతేకాకుండా పైకి రాకుండా ఎవరు కాపాడకుండా బావిపై పెద్దబండరాయితో కప్పారని ఆనాటి చరిత్ర చెబుతుంది. అప్పటి నుండి కొండలమ్మ దేవతా మూర్తిగా కొందరికి ప్రత్యక్షమై మొక్కులను తీర్చడంతో ఆనాటి నుండి అమ్మవారికి దీపారాదనలు చేస్తున్నారని మరికొంత మంది చెప్పుకుంటున్నారు. ఆలయం పూర్తిగా శిధిలావస్తకు చేరుకోవడంతో ఇలా ఉంటే గ్రామాలకు కీడు కలుగుతందని ఆనాటి నుండి గ్రామంలోని పెద్దలు నిత్యం దూపదీప నైవేద్యాలు జరిగే విధంగా చూస్తు గత 50సంవత్సరాలకు పైగా ప్రతి ఏటా ఉగాది పర్వదినాన జాతర జరిగేలా చూస్తున్నట్లు ఆలయ కమిటీ చెబుతుంది. కాకతీయుల కళాఖండాలు మనుమరుగైపోకుండా గత చరిత్రను ఇనుమడింప చేసే విధంగా దేవాదాయ శాఖ అధికారులు శ్రద్ధచూపి పూర్వ వైభవాన్ని తీసుకరావాలని భక్తులు కోరుకుంటున్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మహబూబాబాద్,అగ్రికల్చర్,మార్చి15,ప్రభాతవార్త:



కార్మిక చట్టాలను సవరణ చేసి కార్మికుల హక్కులను కాలరాస్తూ నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదార్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాంసింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరుసగా మూడవ సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తూ లేబర్‌కోడ్‌ల అమలుకు పూనుకుంటుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక లోకం ఎన్నో పోరాటాలు చేసి సాదించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని రద్దు చేసి పది గంటల పని దినాలుగా చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు భద్రతతో కూడిన హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న వైఖరిని విడనాడి కార్మిక హక్కులను కాపాడాలని లేనియెడల కార్మిక పోరాటాలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గడ్డం నరసింహ, నక్క సురేష్, లింగ్యా, దుర్గాప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సామాగ్రి పంపిణీ

-సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ

**బయ్యారం,మార్చి15,ప్రభాతవార్త:**బయ్యారం మండలం జగ్గుతండా గ్రామ పంచాయతీకి చెందిన పారి శుద్ధ్య కార్మికులకు కావా ల్సి న సామాగ్రిని సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ, ఉప సర్పంచ్ గుంజ వీర స్వామి ఆదివారం అం దజేశారు. జగ్గుతండా గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ ఘనంగా సన్మానిం చారు. అలాగే పంచాయతీ సిబ్బంది అందరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మక్కల దుర్గారావు, వైద్యసిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్లపైకి వరదలా మురుగునీరు

-దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు

-జనవాసాలు లేని చోట డ్రైనేజి నిర్మిస్తున్న వైనం

-పాలకవర్గంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు

బయ్యారం,మార్చి15,ప్రభాతవార్త:



పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా తయారైంది బయ్యారం మేజర్ గ్రామపంచాయతీలో పరిస్థితి. పారిశుద్ధ్యంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ముందంజలో ఉందని ప్రగల్భాలు పలికే పాలకవర్గం ఆచరణలో మాత్రం విఫలమవుతున్నారని బిఆర్ఎస్ నాయకులు కల్పన సునీల్ నాయక్ విమర్శించారు. బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వివిధ వార్డులలో సైడ్ డ్రైనేజి, రోడ్ల మరామత్తుల గురించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో ఆదివారం పర్యటించారు. 13వ వార్డులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందన్నారు. రోడ్లపైకి చేరిన డ్రైనేజి నీటి వలన వచ్చే దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు కాలనీల్లో డ్రైనేజి లేవని, పట్టించుకోవాల్సి న పాలకవర్గం కూడా నామమాత్రపు పనులు చేపడుతూ మమా అనిపిస్తున్నారని అందుకు నిదర్శనమే సీసీరోడ్లపైకి డ్రైనేజి చేరిన దుస్థితి అన్నారు. మురికి నీళ్లలోనే రోడ్డు దాటాల్సిన పరిస్థితి కనిపిస్తుందని, మురుగు నీటి దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా డ్రైనేజి వ్యవస్థపై శాశ్వత పరిష్కార మార్గాలు ఆలోచించి డ్రైనేజి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. జన నివాసాలు లేని చోటు నిర్మించే డ్రైనేజి 13వ వార్డులో నిర్మించాలని బిఆర్ఎస్ నాయకులు అధికారులను, పాలకవర్గాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర సునిల్‌నాయక్, వీరభద్రం, సంపత్‌యాదవ్, చంద్రమౌళి, కీర్తిఉదయ్, సాగర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు..

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

మహబూబాబాద్ క్రైమ్,మార్చి15,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలోని మంగళికాలనీ, పత్తిపాక ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గంజాయి సేవిస్తున్న తాళ్ల అభిషేక్, నాయిని ఈశ్వర్ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల నుండి రూ.50వేలు విలువ చేసే 12గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్‌లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సిఐ సూచించారు.

## శ్రీనివాస దంతవైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ టౌన్,మార్చి15,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని తొర్రూరు బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీనివాస దంతవైద్యశాల, మెడికల్ స్టోర్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస దంతవైద్యశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ జ్యోతిరమేష్‌నాయక్, పట్టణ అధ్యక్షులు గణపురపు అంజయ్య, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ సందీప్ ఉన్ని కృష్ణన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

బయ్యారం,మార్చి15,ప్రభాతవార్త:



ముంబై ఉగ్రదాడులు 26/11న జరిగిన సమయంలో అపరిమిత సాహసం, అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించి తన ప్రాణాలను దేశ రక్షణ కోసం అర్పించిన మహానీయుడు మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జయంతి సందర్భంగా సూరం సుధాకర్ రెడ్డి అతని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ ఉగ్రవాదులను ఎదురించి దేశం కోసం చివరి శ్వాస వరకు పోరాడి దేశ ప్రజలను రక్షించేందుకు ఆయన చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆదివారం ఆయన జయంతిని పురస్కరించుకొని దేశం గర్వించదగిన వీరున్ని స్మరించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. దేశభక్తి అంటే ఎంటో, నిజమైన వీరత్వం ఎలా ఉంటుందో, అసలైన నాయకత్వం అంటే ఎమిటో తన జీవితంతో చూపించిన మహానుభావుడిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను మనం గౌరవించాలని, మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ అమరహుతిని, దేశం కోసం ఆయన చేసిన త్యాగాన్ని శాశ్వతంగా మన మనసుల్లో నిలుపుకుందామని సుధాకర్ రెడ్డి అన్నారు

## కాంగ్రెస్ తోనే ముస్లింల అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

తొర్రూరు మార్చి 15 ప్రభాతవార్త

ముస్లింల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు.పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కేంద్రానికి చెందిన జమా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి,బొకేలు అందించి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు సంయుక్తంగా



మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని తెలుపుతూ మైనార్టీల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొంటూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింల అభివృద్ధి కోసం విద్యా,వైద్య, ఉద్యోగ రంగాలలో 4 శాతం రిజర్వేషన్లను కల్పించి ముస్లింల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి కృషి చేయడం జరిగిందని,సబ్బండ వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ మోలానా పాషా,మహ్మద్ షబ్బీర్ అలీ,ప్రధాన కార్యదర్శి మహ్మద్ అమీర్, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దీన్, సహాయ కార్యదర్శులు మమ్మద్ యాకుబ్ పాషా,ఎస్డి చాంద్ పాషా, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ జలీల్,కమిటీ సభ్యులు మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ అమీనుల్ ఇస్లాం, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ నదీమ్, మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు, ఘన సన్మానం.

చిట్యాల, మార్చి 15 ప్రభాతవార్త:


ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారి సేవలను గుర్తించిన సర్పంచ్ తౌటం లక్షి ్మ అంతయ్య, ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు తౌటం నవీన్, జట్టి కుమార్, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## విరిగిన కరెంట్ పోల్ పాటించుకోని విద్యుత్ అధికారులు...

నరసింహుల పేట మార్చి15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గాంధీ బజారులో కరెంట్ పోల్ విరిగి ప్రమాదకరంగా ఉంది.మూడు నెలల క్రితం కరెంట్ స్తంభం కింది భాగంలో చీలిక వచ్చింది.దీంతో విరిగిన స్తంభం స్థానంలో కొత్త స్తంభం నాటడానికి కొత్త స్తంభం తెచ్చి రోజులు గడిచిపోయాయి. స్తంబాన్ని నాటడానికి గుంత ను సైతం తోవ్వి ఉంచడం జరిగింది. విద్యుత్ అధికారుల స్తంభం వెయ్యాల్సి ఉండగా కాలయాపన చేస్తూ నిరక్ష ్యంగా వ్యవహారిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు సైతం చెప్పిన పటించుకోవడం లేదు. గుంత తీసి ఉండటం వల్ల ప్రమాదకరంగా ఉంది. చిన్నపిల్లలు వృద్దులు గుంటలో పడే అవకాశం ఉందని గాంధీ బజారు ప్రజలు మోరపెట్టుకుంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇకనైనా నిర్లక్యం వీడి కొత్త స్తంబాన్ని వేయాలని కోరుతున్నారు.



## మున్నూరుకాపు సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవం

ఇనుగుర్తి, మార్చి 15, ప్రభాతవార్త

ఇనుగుర్తి మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం మొదటి వార్షికోత్సవ వేడుకలు అయ్యగారిపెల్లి శివారులోని వద్దిరాజు కిషన్ బ్రదర్స్ మామిడి తోటలో అత్యంత ఘనంగా జరిగాయి. మండల అధ్యక్షులు పింగిలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 200 మందికి పైగా స్వజాతీయులు, సంఘం సభ్యులు హాజరయ్యారు. ఈ వార్షికోత్సవ సమావేశంలో ముందుగా గత ఏడాది కాలంగా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సభ్యుల మధ్య చర్చించి ఆమోదించారు. అనంతరం సంఘం బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై



కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ లు, వార్డు సభ్యులను ప్రత్యేకంగా సన్మానించారు. అలాగే గత టెన్త్ పరీక్షల్లో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని, ఆదర్శ రైతులను మరియు కమిటీ పీఎస్టీ సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్నూరుకాపు రాష్ట్ర నాయకులు చందా గోపి, తుప్పిళ్ల శ్రీనివాస్ లతో పాటు వద్దిరాజు కిషన్ !! బ్రదర్స్ ప్రతినిధి వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి ఆది చందు, ఉపాధ్యక్షులు బొర్ర శ్రీనివాస్, బండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ముత్యాల మల్లయ్య, గుండ్ల శరత్ చంద్ర సంఘ ఆడిటర్లు కావటి రవీందర్, కొంత ప్రభాకర్, గౌరవ సలహాదారులు రాయిలి ఉప్పలయ్య, జెడల నాగేశ్వరావు, గుండ్ల వెంకన్న, ప్రజాప్రతినిధులు చిన్నముప్పారం సర్పంచ్ రాయిలి భవానిశేఖర్, అయ్యగారిపెల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, ఉపసర్పంచ్ వెంకన్న, లక్షి ్మపురం వార్డు సభ్యుడు ముత్యాల అశోక్, కార్యవర్గ సభ్యులు నవనందుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్..

తొర్రూరు మార్చి 15 ప్రభాతవార్త

పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తో కలిసి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులలో జరుగుతున్న మురికి కాల్వ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం చేస్తామన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో నిధులు మంజూరు చేయించి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో డ్రైనేజీ,మంచినీటి, సిసి రోడ్డు లాంటి సమస్య లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నల్లపు రాజు, చీకటి రమేష్, అరుణ్ కుమార్, రాజు, వెంకన్న, సాయి,సుధాకర్ పాల్గొన్నారు.






## స్కావేంజర్ల మండల కమిటీ ఎన్నిక

నెల్లికుదురు,మార్చి 15,ప్రభాత వార్త

మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆవారి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్కావేంజర్ల సంఘం మండల సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్ల రాష్ట్ర కమిటీ సభ్యులు ఇసంపల్లి సైదులు, మహబుబాబాద్ జిల్లా అధ్యక్షుడు నెమ్మది వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 28 700 మంది ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని, మహబుబాబాద్ జిల్లాలో 720 పాఠశాలలో కార్మికులు గా పనిచేస్తున్నరన్నారు. ప్రభుత్వపరంగా నిర్వహించే పాఠశాల పరిశుభ్రత మూత్రశాలల పరిశుభ్రత చెట్ల పెంపకం తదితర




పనులు చేస్తున్నారని వారికి ప్రభుత్వం విద్యార్థినీయుల సంఖ్యను బట్టి వేతనం చెల్లిస్తున్నారని, అలా కాకుండా సమాన పనికి సమాన వేతనం అందించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఇచ్చే వేతనాన్ని నేరుగా తమ అకౌంట్లో జమ చేయాలన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పూర్తిస్థాయిలో పాఠశాలలోనే పనులు చేస్తూ ఉంటారని కానీ వారికి ఇచ్చే వేతనం చాలా తక్కువగా ఉంటుందని ప్రభుత్వపరంగా తమ పనిని గుర్తించి వేతనం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతరం నెల్లికుదురు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్ల సంఘం మండల అధ్యక్షునిగా యాకూబ్ పాష ఉపాధ్యక్షులుగా హెచ్ వెంకన్న మండల ప్రధాన కార్యదర్శిగా అవ్వారి శ్రీనివాస్ కార్యదర్శిగా గూడెల్లి ఉమా. కోశాధికారిగా ఇసంపెల్లి ఐలమ్మ కార్యవర్గ సభ్యులుగా కొమురయ్య డొనుక వెంకటమ్మ చెడుపాక ఉప్పలమ్మ జిలకర సుగుణమ్మ ఎండి గౌస్య పబ్బు వెంకటమ్మ ఇసంపల్లి ముత్తయ్య మంద సుజాత. కే రాధిక తదితరులు పాల్గొన్నారు..

## ఏసీపీ నాగయ్య కుటుంబానికి గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం పరామర్శ

ఇనుగుర్తి, మార్చి 15, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన ఇనుగుర్తి గౌడ సంఘం సొసైటీ మాజీ అధ్యక్షులు కందునూరి కొమురయ్య సతీమణి ఉపేంద్ర ఇటీవలే అనారోగ్యం తో మృతి చెందగా వారి కుమారులైన గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు ఏసీపీ కందునూరి నాగయ్య, ఎస్ఐ ప్రేమ్ కుమార్ లను ఆదివారం రోజు గౌడ కౌండిన్య సంక్షేమ సంఘ నాయకులు పరామర్శించి, సంఘం తరుపున అందించే ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధు, కోశాధికారి వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, గడ్డం శ్రీకాంత్, ఉమ్మగాని వెంకన్న, కందునూరి రంగన్న, దుబ్బాక రవి, కందునూరి రవి, గడ్డం సునీల్, వేముల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# చింతకానిలో వెలుగు జీవన జ్యోతి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం...

**మహిళల స్వయం ఉపాధికే లక్ష్యం...**

**15 రోజుల ఉచిత కుట్టు శిక్షణ..**

**సద్వినియోగం చేసుకోవాలని మహిళామానులకు పిలుపు..**

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*

మహిళల ఆర్థికాభివృద్ధి మరియు స్వయం ఉపాధి లక్ష ్యంగా చింతకాని మండల కేంద్రంలో వెలుగు జీవన జ్యోతి విలేజ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి



అవకాశాలు మెరుగుపడతాయని నిర్వాహకులు తెలిపారు. చింతకాని క్లస్టర్ పరిధిలోని అంకుశాపూర్, బయ్యారం, ఇబ్రాహీంపల్లి, చింతకాని, మరియు జగ్గయ్యపేట గ్రామ సంఘాల నుండి ఎంపిక చేసిన 25 మంది మహిళలతో మొదటి బ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ శిక్షణ మొత్తం 15 రోజుల పాటు కొనసాగుతుంది. శిక్షణ పొందే అభ్యర్థుల సౌకర్యార్థం ప్రతిరోజూ మధ్యాహ్న భోజన వసతిని కూడా ఏర్పాటు చేయడం విశేషం. ఈ బ్యాచ్ పూర్తి కాగానే, మరికొందరికి అవకాశం కల్పిస్తూ తదుపరి బ్యాచ్‌ను ప్రారంభిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. మహిళలు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, సి.ఆర్.పి రజిత, వివో అధ్యక్షురాలు, వీఓఏలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు మరియు కుట్టు శిక్షణ నేర్చుకునే మహిళలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన శ్రీనుబాబు

*మహాదేవపూర్, మార్చి 15, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదివారం కన్నెపల్లి (మెట్ పల్లి ) మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఇటీవల తీవ్రమైన బ్యాక్ పెయిన్ సమస్యతో శస్త్రచికిత్స చేయించుకున్న రవీందర్ రెడ్డి నివాసానికి వెళ్లిన శ్రీను బాబు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరితగతిలో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ధైర్యం అందించారు. అంతేకాకుండా, మళ్లీ ప్రజాసేవలో అదే ఉత్సాహంతో చురుకుగా పాల్గొనాలని ధైర్యం మరియు ప్రోత్సాహం అందించారు. మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి సేవలను ప్రశంసిస్తూ, తమ పార్టీ తరపున మద్దతును పునరుద్ఘాటించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మెట్ పల్లి సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవ రెడ్డి, వార్డ్ సభ్యులు కత్తరసాల దుర్గం రవీందర్, మాజీ ఉపసర్పంచ్ బుర్రి పోచం, యూత్ నాయకులు దాసరి కుమార్, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కేయూ పురుషుల హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 15 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పురుషుల హ్యాండ్ బాల్ జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వెల్లూరులోని విట్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వెంకయ్య తెలిపారు.

## ఆచార్య లింగమూర్తి పార్థివదేహానికి కేయు వీసీ నివాళులు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 15 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి ఆదివారం ఉదయం దివంగత ఆచార్య లింగమూర్తి నివాసానికివెళ్లి వారి



పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య లింగమూర్తి విద్యారంగాలలో చేసిన విశిష్ట సేవలను ఆయన స్మరించుకున్నారు. అనంతరం ఆచార్య లింగమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల

### వర్ధంతి సభలు విస్తృతంగా నిర్వహించండి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 15 ప్రభాతవార్త :*

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) కాకతీయ విశ్వవిద్యాలయ కమిటీ ఆధ్వర్యంలో భారత జాతీయ ఉద్యమ వీరులు షాహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి స్మారక వారోత్సవాలను ఈనెల 23నుండి 30వరకు అన్ని విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని కోరుతూ కేయూలోని పద్మాక్షి గర్ల్స్, అంబేద్కర్ హాస్టల్, ప్రిన్సిపాల్ ఆఫీస్ ముందు వాల్‌పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. కేయూ ప్రధాన కార్యదర్శి వి.కావ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో షాహీద్ భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్‌లు చేసిన పోరాటం, ప్రాణ త్యాగాలు దేశంలోని విద్యార్థి, యువతకు నేటికీ ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు బి. గణేష్, కే.సంగీత, ప్రసన్న, రాజ్‌కుమార్, చరణ్, బాలాజీ, సాయికుమార్, భాను, మనోజ్, రాకేష్, పవన్ కళ్యాణ్, వంశీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.






## మొక్కజొన్న చేనులను ముంచెత్తిన అగ్ని మంటలు

*గంగారం మర్చి 15,ప్రభాతవార్త*

గంగారం మండలం మర్రిగూడెంలో చూస్తుండగానే అగ్నికీలలు ఆకాశాన్ని తాకుతూ సమీపంలోని మొక్కజొన్న తోటలను చుట్టుముట్టాయి, ఎండవేడికి



ఎండుటాకులు తోడవడంతో మంటలు క్షణాల్లో విస్తరించాయి. మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక వాహనం అందుబాటులో లేకపోవడంతో, స్థానిక రైతులు తమ ట్రాక్టర్లనే అగ్నిమాపక యంత్రాలుగా మార్చారు. మంటలు పక్క పొలాలకు వ్యాపించకుండా ట్రాక్టర్ల సహాయంతో పొలాన్ని దున్నుతూ చదును చేసారు,ప్రభుత్వం స్పందించి ఉమ్మడి కొత్తగూడ మండలంలో శాశ్వత ప్రాతిపదికన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలిగా మల్లెల భాగ్యమ్మ

*కొత్తగూడ, మార్చి 15, ప్రభాత వార్త*

కొత్తగూడ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలిగా కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కుంజా బిక్షపతి



(కోనాపురం), ప్రధాన కార్యదర్శిగా నూనావత్ ఈర్య, (పోగుల్లపల్లి), సహాయ కార్యదర్శిగా వట్టం శ్రీనుబాబు (గోపాలపురం),కోశాధికారిగా తేజవత్ పార్వతి (రామన్నగూడెం)లు ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా తోలేం అనంతరావు, బానోత్ దేవేందర్, ఈసం పుష్పలత ,గొంది సోని, వంక రామయ్య లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, జిల్లా నాయకులు బానోత్ రూపు సింగ్, బ్లాక్ నాయకులు కర్ర జనార్దన్ రెడ్డి, కాయితోజు ఉపేంద్ర చారి, సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రమ్మ తల్లి పండగ

*గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త*

చంద్రుగూడెం గౌడ గీతా పారి శ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎర్రమ్మ తల్లి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తమ కుల దైవంగా పూజించే ఎర్రమ్మ తల్లి పండుగను ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం ముందు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని సంఘం అధ్యక్షుడు సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా గీతా కార్మికులు సామూహికంగా ఎర్రమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించినఎర్రబెల్లి స్వర్ణ



**మార్చి 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం రోజున గాంధీ భవన్ లో మొగిలి సునీత రావు దగ్గరి నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ మీనాక్షి నటరాజన్, మంత్రులు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్, మయూరి సింగ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ, ఒక దేశం లేదా రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి మహిళల స్థితిని బట్టి తెలుస్తుందని చాలా మంది అంటారు. మహిళలు బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యలో ముందుకు వెళితేనే రాష్ట్రం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు అలాగే అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. మన ప్రభుత్వం లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాదు, మహిళలను ఆర్థికంగా బలమైన నాయకులుగా తీర్చిదిద్దడం కూడా. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేస్తూ, వచ్చే ఐదేళ్లలో లక్షలాది మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం వారికి కొత్త అవకాశాలను కల్పిస్తోంది. అలాగే వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళల వ్యాపారాలను ప్రోత్సహిస్తోంది. మహిళల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమైనది. అందుకే ప్రభుత్వం 'అమ్మ ఆరోగ్యం' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా 18 ఏళ్లు దాటిన మహిళలకు ఉచితంగా అనేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తున్నారు. క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విద్య మరియు ఇతర రంగాల్లో కూడా మహిళలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతోంది. మహిళలు బలంగా ఉన్నప్పుడు కుటుంబం బలంగా ఉంటుంది, కుటుంబం బలంగా ఉన్నప్పుడు సమాజం బలంగా ఉంటుంది. ఈ నమ్మకంతోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. సోనియా గాంధీ ఇచ్చిన హామీ మేరకు మహిళల సంక్షేమం కోసం మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు.

## ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని



**మార్చి 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపకులు గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయినవోలు వెంకట సత్య మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుదిమల్ల శ్రీనివాసాచార్యులు, లలిత గాయత్రి సేవా సహకార సంస్థ నాయకులు చకిలం సుధాకర్ రావు, పంచాంగ సిద్ధాంతకర్త వి. బాలకృష్ణ శర్మ, దశమహావిద్య ఉపాసకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పంచాంగ కర్తలు ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ముహూర్తాలు, పండుగల విషయంలో ప్రజల మనోభీష్టాలు నెరవేరేలా పంచాంగాలను సిద్ధం చేయాలని సూచించారు. పండుగల విషయంలో విభిన్న అభిప్రాయాలు ఉండకూడదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క-సారలమ్మ జాతర, బతుకమ్మ పండుగ, దసరా ఉత్సవాలు వంటి పండుగలు అత్యంత ప్రాముఖ్యత కలిగినవని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

**పరకాల మార్చి 15 (ప్రభాతవార్త**



అభిమానాన్ని, నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని పరకాల పట్టణంలోని ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఒంటేరు రమేష్ నిర్దేశం చేశారు. పురపాలక సంఘం పరకాలలోని వివిధ వార్డులలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ కౌన్సిలర్లకు అంబేద్కర్ సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులైన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.. పరకాల పట్టణంలో 4వ వార్డు అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ అభివృద్ధి కమిటీ రాజీపేట వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎస్సీ ఎస్టీ నూతన కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటులో బొచ్చు రాజు స్వేరో అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంటేరు రమేష్ సర్కిల్ ఆఫ్ ఇన్స్పెక్టర్ పోలీస్, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కరిస్ట్ వాగ్దేయ కళాకారుడు రచయిత మచ్చ దేవేందర్ విచ్చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాలుగు 1వ వార్డు దుబాసి వెంకటస్వామి, 2వ వార్డు బొచ్చు శ్యామల బాబు రావు, 4వ వార్డు ఏకు దివ్య విద్యాసాగర్ వైస్ చైర్మన్, 10వ వార్డు పసుల లావణ్య రమేష్, 11వ వార్డు గుండెల్లి సదన్ కుమార్, 13వ వార్డు బొచ్చు మాధవీలత జాన్సన్, 17వ సుభద్రసాల్మన్, 19వ వార్డు కొయ్యడ శ్రీనివాస్, 20వ వార్డు పాలకుర్తి శ్రీనివాస్, 21వ వార్డు సుదమళ్ళ రమేష్ లను రాజపేట అంబేద్కర్ కమిటీ తరఫున సీఐ ఒంటేరు రమేష్ చేతుల మీదుగా నూతన కౌన్సిలర్లను శాలువాతో సన్మానించి ఫోటో ప్రేమ్ అందించారు దేశాభివృద్ధి కోసం, దళిత జాతి అభ్యున్నతి కోసం ప్రగతిశీల వాదులంతా అంబేద్కరిజాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అనేక గ్రంథాలను అధ్యయనం చేసి ఈ దేశానికి కులం ద్వారా పెను ప్రమాదం ఉందని తెలుసుకున్నారు. 'కుల నిర్మూలన' పుస్తకం రాశారు. అధ్యయనం నుంచే ఆచరణ మొదలవ్వాలని సూచించారు. అంబేద్కర్ తన చిన్నతనం నుంచి ఎదుర్కొన్న కుల వివక్షను, దానికి మూలమైన హిందూ మత కట్టుబాట్ల సంకెళ్లను తెంపడానికి జీవితాంతం పోరాటం చేశారు. భారత సమాజాన్ని మార్చాలనే ఉద్దేశంతో నిరంతరం అధ్యయనం చేశారు. . ఈ కార్యక్రమంలో వార్డు మరియు కమిటీ సభ్యులు గడ్డం రమేష్, ఏకు కేశవులు, ఏకు సారయ్య, గొవింద కుమార స్వామి(డిలర్), పెండెల శ్రీనివాస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఒంటేరు మహేందర్, దాట్ల మహేష్, మేకల అశోక్ తిక్క దినేష్, కోడెపాక సచిన్ అంబేద్కర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# హనుమకొండలో హమాలీ కార్మికుల సింహ గర్జన

**బహిరంగ సముఖ్య అతిథులుగా పాల్గొన్న సీతక్క**
**, నాయిని, కోదండరాం**

**మార్చి 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:హమాలీల సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని హయగ్రీవాచారి మైదానంలో నిర్వహించిన హమాలీ మహా గర్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క), వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి ముందు హమాలీలు అంబేద్కర్ జంక్షన్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగి హయగ్రీవాచారి మైదానం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుడు తన కష్టంతో సంపాదించే ఏకైక వ్యక్తి అని పేర్కొన్నారు. సమాజం అభివృద్ధి చెందడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. హమాలీల సమస్యలను తప్పకుండా అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్నారని, ప్రజా ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటుందని తెలిపారు. హమాలీల సంక్షేమం కోసం తన వంతు సహాయంగా సీడీఎఫ్ నిధుల ద్వారా రూ.20 లక్షలు విడుదల చేస్తానని ప్రకటించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ హనుమకొండ కేంద్రంలో హమాలీల కోసం భూమి కేటాయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. హమాలీలు రక్తాన్ని చెమటగా మార్చి కష్టాన్ని ఇష్టంగా చేసుకుని జీవనం సాగిస్తున్నారని, ఇంత పెద్ద స్థాయిలో ఒక వేదికపై చేరి తమ సమస్యలను చెప్పడం ఎంతో సంతోషకరమని అన్నారు. హమాలీలకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ బోర్డు ఏర్పాటు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ వంటి అంశాలపై ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కొద్దిపాటి ఆలస్యం జరిగినప్పటికీ తప్పకుండా ఆ హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాల్లో హమాలీ సంఘాలకు భూమి కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క తెలిపారు. గ్రామాల్లో పనిచేసే హమాలీలకు కూర్చునేందుకు కూడా స్థలం లేకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి హమాలీల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా పని చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రచయిత మిట్టపల్లి సురేందర్, గాయకులు చుక్క రామ్ నర్సయ్య, హమాలీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, కార్మికులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో హమాలీలు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 15సే**



ఎదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్, హౌస్ బూజూర్గు గ్రామాల్లో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడం ఎంతో సంతోషకరమని అన్నారు. పేదల కళ్లలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకలని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముందుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఎంపీడీవో ఎం. శ్రీనివాస్ రెడ్డి, కటాక్షపూర్ సర్పంచ్ షబానా అబ్దుల్ గఫూర్, హౌస్ బూజూర్గు సర్పంచ్ సయ్యద్ మోలా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి అల్వాల రవి, కాంగ్రెస్ సమన్వయ సభ్యులు అబ్దుల్ కఫూర్, మార్కా రజనీకర్, కక్కర్ల రాజు, ఇఫ్తార్ ,మారేపల్లి రాజయ్య, బోడిగ రాంబాబు కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సేవాగుణంతోనే ఉపవాస దీక్షలు

ధర్మసాగర్, మార్చి 15 (ప్రభాతవార్త):



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో మైనార్టీ కుటుంబాలకు ఆదివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్, రిటైర్డ్ డీఎస్పీ ఎస్.ఎం. అలీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్.ఎం. అలీ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు పాటిస్తూ నీతి, న్యాయం, సేవాగుణంతో జీవించాలని సూచించారు. సర్పంచ్ రేణుక వెంకట్ మాట్లాడుతూ గ్రామంలోని పేద మైనార్టీ కుటుంబాలను తమ కుటుంబ సభ్యులుగా భావించి రంజాన్ తోఫాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాబోయే ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన మైనార్టీలకు కూడా ఇళ్లు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, వార్డు సభ్యులు శ్వేత, కృష్ణవేణి, ప్రణీత, నరేడ్ల రాజేష్, కందుకూరి విజయ్ చందర్, కోతి సాంబరాజు గౌడ్, ఎతరాజుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## చట్టసభల్లో ప్రజా స్వరం.. ఓంకార్ వారసత్వాన్ని నిలబెట్టాలి

శాయంపేట, మార్చి 15,(ప్రభాతవార్త):



శాయంపేట మండలం వసంతపూర్ గ్రామంలో ఓంకార్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.సి.పి.ఐ శాయంపేట మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్ మాట్లాడుతూ చట్టసభల్లో ప్రజల కోసం పోరాడిన నాయకుడు ఓంకార్ అని కొనియాడారు.నర్సంపేట నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఏకధాటిగా ఎన్నికై ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన యోధుడని పేర్కొన్నారు. జీవితాంతం ఎర్రజెండాను వదలకుండా బూర్జువా పార్టీలకు అనుకూలంగా నిలవని సిద్ధాంత నాయకుడు ఓంకార్ అని తెలిపారు.ఓంకార్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 17న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే సభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎండి అష్రఫ్, లడే కిషన్, ముప్పరపు శంకర్, జవ్వాజి నరసయ్య పాల్గొన్నారు.

## ఆది రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సామాజిక సేవకుడు

శాయంపేట, మార్చి 15,(ప్రభాతవార్త):

శాయంపేట మండలానికి చెందిన " వెలుగు " రిపోర్టర్ దుంపల మహేందర్ రెడ్డి తండ్రి, భారత్ గ్యాస్ గోడౌన్ సప్లై అధినేత ఆది రెడ్డి ఇటీవల పరమపదించారు. వారి పెద్దకర్మ పుణ్యవచన కార్యక్రమం సందర్భంగా ఆదివారం శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామంలోని వారి నివాసానికి సామాజిక సేవకుడు అమ్మ అశోక్ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆది రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన ఆయన, అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

పరకాల మార్చి 15 (ప్రభాతవార్త )



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పరకాల మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చందుపట్ల రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనంతో పాటు కమిషన్ పెంచుతామని, డీలర్లతో పాటు కుటుంబ సభ్యులకు ఆరోగ్య శ్రీ కార్డులు, అర్హులైన వారికి ఇండ్లమంజూరు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చడంతో రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ రేషన్ డీలర్ల కాంగ్రెస్ గెలుపుకు అహర్నిశల్ శ్రమించారని తెలిపారు. అలాగే డీలర్లు చనిపోతే అంత్యక్రియలకు రూ 30వేల తక్షణ సహాయం అందించాలని రాజేందర్ రెడ్డి కోరారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగడిచినప్పటికి హామీలు అమలులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ డీలర్లకు రేషన్ షాపుల నిర్వాహణ తలకు మించిన భారమైనప్పటికి ప్రభుత్వం గౌరవ వేతనంతో పాటు పలు సౌకర్యాలు కల్పిస్తుందన్న ఆశతో కష్టనష్టాలను భరించి ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా రేషన్ ను వినియోగదారులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని కోరారు.

## ఘనంగా ఫాదర్ కొలంబో 100వ జయంతి వేడుకలు-

ధర్మసాగర్, మార్చి 15 (ప్రభాతవార్త):

పేదల తండ్రి ప్రముఖ సేవామూర్తి ఫాదర్ కొలంబో 100వ జయంతి వేడుకలు కరుణాపురంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫాదర్ కొలంబో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ మెత్రాసనా పాలనాధికారి ఫాదర్ విజయ్ పాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాదర్ కొలంబో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ముఖ్యంగా పేద ప్రజలకు విద్యా, వైద్య సేవలు అందించడంలో విశేష కృషి చేశారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ఆయన సేవలను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య కేంద్రం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ తరుణ్ రెడ్డి, ఫాదర్ చిన్నపరెడ్డి, ఫాదర్ సుధాకర్, వంగలపల్లి సర్పంచ్ భూక్యా మేనక, కరుణాపురం సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్, పెద్దపెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, ధర్మాపురం సర్పంచ్ బొమ్మినేని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సిబ్బందే బలం

ధర్మసాగర్ /వేలేరు, మార్చి 15 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి ఈ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, తాగునీటి సరఫరా తదితర పనుల్లో నిరంతరం శ్రమిస్తున్న సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్, జీపీ కార్యదర్శి రవికుమార్, వార్డు సభ్యులు సంధ్య, సురేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

శాయంపేట, మార్చి 15,(ప్రభాతవార్త)

:తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు.ఈ మేరకు సర్పంచ్ చింతల ఉమా ఆధ్వర్యంలో సిబ్బందికి కిట్లు, సబ్బులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, నీటి సరఫరా వంటి పనుల్లో నిరంతరం కృషి చేస్తున్న సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, వార్డు సభ్యులు కూరాకుల మంజుల, కోలా సుజాత, రాయరాకుల సుమన్, పరిమళ్ల నోములేశ్వర్, ముంజలా నందిని, మారపెల్లి రమ, దైనంపెల్లి అరుంధతి, సిబ్బంది రమేష్, యాకయ్య, సూర్యం, లక్ష్మి ్మ, విమల, ప్రవీణ్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కాన్సిరాం 92 వ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి/ ఎల్కతుర్తి: మార్చి 15 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాన్య శ్రీ కాన్సిరాం 92 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ , ఎస్సి,బీసీ అనుబంధ నాయకులు బొంకూరి రాజు మాట్లాడుతూ ఓట్లు మావి సీట్లు మీవి ఇకపై చెల్లదు ఇకపై సాగదు అనే నినాదంతో భారత దేశ అగ్రకుల రాజకీయాలను బహుజన రాజకీయాలుగా మార్చిన బహుజన నాయకులు బిఎస్పి పార్టీ వ్యవస్థాపక కాన్సిరాం అని అన్నారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో రాజ్యాధికారమే మాస్టర్ కి అనే నినాదంతో బహుజనులను ఏకం చేసి కనీస సౌకర్యాలు లేకుండా సైకిల్ యాత్ర కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసిన మహనీయుడు ఉత్తరప్రదేశ్లో కుమారి మాయావతి దళిత మహిళను 4 సార్లు ముఖ్యమంత్రిగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. భవిష్యత్తులో అగ్రకులాలు ఏకమై రాజ్యాధికారం దక్కించుకోవాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ప్రకాష్, సురేష్, రవి , అడ్లూరిబాబు ,అంబాల కిరణ్ ,రేణిగుంట్ల సాంబయ్య, రాజేష్ మహిళలు పాల్గొన్నారు

## హసన్ పర్తి షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి గురైన ఇల్లును సందర్శించిన అధికారులు

హసన్ పర్తి, మార్చి 15, ప్రభాతవార్త

.హసన్ పర్తి మండల కేంద్రంలో శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఎలక రాజు వెంకటేశ్వర్లు ఇంటిని వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి ఆదేశాల మేరకు సందర్శించిన అధికారులు శనివారం రాత్రి గ్రేటర్ వరంగల్ హసన్ పర్తి 66 డివిజన్ మసీదు దగ్గర ఎలుక రాజు వెంకటేశ్వర్లు వారి ఇంట్లో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి దీనిని గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయగా వెంటనే వచ్చి మంటలు అదుపు చేసేలోపు ఇల్లు మొత్తం దగ్నమైపోయింది ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఉదయం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి దృష్టికి తీసుకువెళ్లి అధికారులకు వెంటనే స్పందించి ఇల్లును సందర్శించడం జరిగింది . ఇంటిలో విలువైన మూడు తులాల బంగారం, బట్టలు, కర్ర వస్తువులతో పాటు, వంట సామాగ్రి పూర్తిగా మంటల్లో బూడిది కావడంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడినట్లు అయింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణసాయంగా వారిని ఆదుకోవాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఫోన్లో స్పందిస్తూ ప్రభుత్వం పరంగా వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 66 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆర్ ఐ పజిల్ , అశోక్ జిపిఓ మనిమ్మ వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచి తమ్ముడి వివాహానికి హాజరైన మంత్రి



**ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 15:**

ఆత్మకూరు మాజీ సర్పంచి పర్వతగిరి రాజు తమ్ముడి వివాహ వేడుకకు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పల్లె ప్రకృతి వనంలో ఎన్ఎస్ఎస్ శుభ్రత కార్యక్రమం

**ధర్మసాగర్, మార్చి 15 (ప్రభాతవార్త):**




ఎన్ఎస్ఎస్ ప్రత్యేక వారం రోజుల క్యాంప్‌లో భాగంగా ఎం.జె.పి బీసీ గురుకుల స్టేషన్ ఘన్‌పూర్ (బాలురు) జూనియర్ కళాశాల విద్యార్థులు మూడవ రోజు పెద్ద పెండ్యాల గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వన పరిసరాలను శుభ్రపరచడంతో పాటు చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజ అభివృద్ధికి పరిశుభ్రత ముఖ్యమైన సోపానం అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవాభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కనుకుల శ్రీనివాస్, లెక్చరర్ బాబు, పీఈటీ రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగాల నారాయణరెడ్డి

**శాయంపేట, మార్చి 15,(ప్రభాతవార్త)**

:శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన అరికిల్ల సుధాకర్ కుమారుడి వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి నారాయణరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శాయంపేట ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, మైలారం గ్రామ మాజీ ఎంపీటీసీ గడిపే విజయ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ అరికెల ప్రసాద్, కోడెపాక సందీప్ కూడా పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి.స్వర్ణ,కి శుభాకాంక్షలు తెలియజేసిన జంగా.రాఘవ రెడ్డి,

**కాజీపేట్ మండల్ మార్చి15(ప్రభాతవార్త)**

గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలసి జంగా. రాఘవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణని, కి శాలువాతో సన్మానించి,హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్,జంగా.రాఘవ రెడ్డి,



## తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ స్కూల్,వార్షిక దినోత్సవ వేడుకలు

**కాజిపేట్ మండల్ మార్చి15(ప్రభాతవార్త)**



తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల, సోమిడి,కాజీపేట వార్షిక దినోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్‌లోని తాళ్ల పద్మావతి అభ్యాసకుల భూమి సంస్థల సంఘం అధ్యక్షుడు తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలను నడపడం కంటే విద్యార్థులను భవిష్యత్తులో అన్ని అంశాలలో సిద్ధంగా ఉంచడం భవిష్యత్ ప్రపంచ సవాళ్లకు అనుగుణంగా మార్చడం ముఖ్య ఉద్దేశ్యం అని ప్రేక్షకులకు మరోసారి ధృవీకరించారు.పిల్లల భవిష్యత్తును సిద్ధం చేయడం అనేది తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల ప్రధాన నినాదం అని తాళ్ల మల్లేశం చైర్మన్ అన్నారు.పాఠశాల పాఠ్యాంశ నిర్మాణం పనితీరు విద్యార్థులకు విద్యారంగంలో అలాగే క్రీడలు, ఆటలు, సంగీతం, నృత్యం, ఆవిష్కరణలు, నైపుణ్యాలు వంటి అదనపు సహ పాఠ్య కార్యకలాపాలలో సమాన అవకాశాలను అందిస్తుంది. పాఠశాల విద్యార్థులు ఇప్పటికే సైన్స్ ఫెయిర్, వివిధ ఒలింపియాడ్ పరీక్షలు, నృత్య పోటీలు, మ్యాథ్స్, స్పెల్బీ పరీక్షలు క్రికెట్, స్కిప్పింగ్, సాఫ్ట్ బేస్ బాల్ మొదలైన క్రీడలలో బ్యాగింగ్ బహుమతులు పొందడం ద్వారా పాఠశాల యొక్క నినాదాన్ని నిరూపించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు చాలా ఆకర్షణీయంగా శక్తివంతంగా ఉన్నాయి. డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీచైతన్య, డాక్టర్ వరుణ్‌వైష్ణవి, ప్రిన్సిపాల్ జగదీశ్వర్, కోఆర్డినేటర్ సౌమ్య, మహేందర్ రెడ్డి, భాగ్య లక్ష్మి ్మ, సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## రైల్వే జేఏసీ మహా నిరాహార దీక్షకు వివిధ పార్టీలు మద్దతు

**కాజిపేట్ మండల్ మార్చి15(ప్రభాతవార్త)**




రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరాహార దీక్ష చేస్తున్న వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులను కలిసి సంఘీభావం తెలిపారు.కాజీపేటలో నిర్మాణం జరుగుతున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఇంటికో ఒక ఉద్యోగం ఇవ్వాలని, అలాగే



స్థానిక యువకులకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని అలాగే కాజీపేట న్యూ రైల్వే డివిజన్ గా వెంటనే ఏర్పాటు చేయాలని, ఈ నియామకాలను ఆర్.ఆర్.బి, ఆర్.ఆర్.సి ద్వారా కాకుండా స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.గత 25 సంవత్సరాలుగా కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్, వర్క్‌షాప్ ఏర్పాటుకు ఎన్నో ఉద్యమాలు జరిగిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కాజీపేటకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా,తెలంగాణ జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం రెడ్డి, సంగం రెడ్డి పృధ్వీరాజ్ యాదవ్,కాల్వ శ్రీనివాస్ యాదవ్ ఆవల రాధికా రెడ్డి 64వ డివిజన్ కార్పొరేటర్,63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,మాజీ కార్పొరేటర్,తొట్ల.రాజు యాదవ్, రైల్వే జేఏసీ కన్వీనర్ దేవరపల్లి రఘు, అధ్యక్షులు కుంద్ర నర్సింగరావు,బస్కే కృష్ణ, గంగుల శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి రమేష్, మంద కుమార్ మాదిగ,ఎంఆర్పీఎస్ నాయకుడు సురేందర్ మాదిగ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసునూరి మనోహర్ రైల్వే పెన్షనర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు, సంఘాల ప్రతినిధులు, భూములు కోల్పోయిన రైతులు, స్థానిక పెద్దలు, మహిళలు,యువకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు ప్రజా సంఘాల నాయకులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశ అభివృద్ధికి 2027 జనాభా లెక్కలు కీలకం

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిజిల్లా, మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

త్వరలో నిర్వహించనున్న 2027 జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి అత్యంత కీలకమని, అధికారులు పూర్తి అవగాహనతో క్షేత్రస్థాయిలో బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి అనురాగ్ జయంతి పేర్కొన్నారు.జిల్లాలో జనాభా గణన-2027ను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణన చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థంగా నిర్వహించేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, విధానాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.జనాభా గణన రెండు దశల్లో నిర్వహించబడుతుందని కలెక్టర్ వివరించారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా), గృహాల గణన మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని చెప్పారు. రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.భారతదేశంలో మొదటి జనాభా లెక్కలు 1872లో నిర్వహించబడినట్లు తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన సెన్సస్‌కు సంబంధించిన వివరాలను అధికారులు ఆన్లైన్ ద్వారా పరిశీలించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈసారి జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను గణన ప్రారంభానికి ముందే అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి అంశాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని తెలిపారు.మూడు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి , జిల్లా సెన్సస్ అధికారి వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిడిఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

